www.prajakalam.in
epaper.prajakalam.in
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM TELUGU DAILY
తెలుగు దినపత్రిక

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

శుక్రవారం | 08-08- 2025 సంపుటి: 16 , సంచిక: 125, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## రీజినల్ రింగ్ రోడ్డు
# తెలంగాణకు మణిహారం

2-3 నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులు

ఆరు లేన్లుగా అప్‌గ్రేడ్ చేయడం వల్లే ఆలస్యం

నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకే టాస్క్‌ఫోర్స్ కమిటీ

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 6 (ప్రజాకలం ప్రతినిధి):** రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారమని.. రెండు మూడు నెలల్లో పనులు ప్రారంభించాలనే చిత్తశుద్ధితో ఉన్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తి అయిందని, 6 లేన్లుగా అప్‌గ్రేడ్ చేయటంతోనే పనులు ఆలస్యం అయ్యాయని ఆయన వివరించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా ఉన్న చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. భూ పరిహారం చెల్లింపు ప్రక్రియ వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఎన్‌హెచ్ఏఐ, ఎంవోఆర్‌టీహెచ్ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సరైన ప్రణాళికలతో వెళ్లేందుకు.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు.. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చైర్మన్‌గా, స్పెషల్ సీఎస్, సీసీఎల్ఏ కమిషనర్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, నీటిపారుదల, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మైనింగ్, పీసీసీఎఫ్, ఎన్‌హెచ్ఏఐ, ఎంవోఆర్‌టీహెచ్, ఆర్ అండ్ బీ ఎన్‌హెచ్ చీఫ్ ఇంజినీరు సభ్యులుగా ఏర్పాటైన ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ గురువారం సెక్రటేరియట్‌లో సమావేశమై పలు అంశాలపై చర్చించింది.

తరువాయి 2వ పేజీలో...

## ఫిరాయింపు తప్పని సుప్రీం తీర్పిచ్చినా
# మేం సేఫే
## 65 మంది ఎమ్మెల్యేలు మాతో ఉంటారుగా?

ఎన్నికల్లో ఓడించడమే ఆయనకు పెద్ద శిక్ష

ఫాంహౌస్‌లో తనను తాను బంధించుకున్న కేసీఆర్

ఎన్నికల ప్రక్రియలో మోసాలు జరిగేది నిజం

కొడంగల్‌లోనే 15 వేల ఓట్లు మాయం

మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ, ఆగస్టు 7 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కొత్తగా జైల్లో పెట్టాల్సిన పని లేదని, ఆయనకు ఎర్రవల్లి ఫాంహౌసే చర్లపల్లి జైలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన తనను తాను జైల్లో పెట్టుకున్నారని చెప్పారు. గురువారం ఢిల్లీలోని తన అధికార నివాసంలో రేవంత్ మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "కేసీఆర్ ఫాంహౌసకు, చర్లపల్లి జైలుకు తేడా ఏముంది? అక్కడా పోలీసులు ఉంటారు, ఇక్కడా ఉన్నారు. మధ్య మధ్యలో విజిటర్స్ వచ్చి మాట్లాడి వెళ్తారు. కేసీఆర్‌ను ఓడించడమే పెద్ద శిక్ష. కేసీఆరే కాదు. ఏ రాజకీయ నాయకుడికైనా ఎన్నికల్లో ఓడించడమే అతిపెద్ద శిక్ష. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నాకు తెలియదు. ప్రతిపక్ష నేత హోదాలో ఉన్నారు కాబట్టి ఆయనకు అనారోగ్య సమస్య తలెత్తితే మంచి వైద్యం అందించాలని ఆరోగ్య సెక్రటరీకి చెప్పా. కాకపోతే మా ఆరోగ్యం గురించి ఎవరికీ చెప్పేది లేదని అంటున్నారు. గతంలో జైపాల్ రెడ్డి ఆరోగ్యం విషయంలో అప్పటి ప్రభుత్వం ఇలానే స్పందించింది. వాజ్‌పేయి విషయంలోనూ ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రద్ధ తీసుకున్నారు. నేను విద్వేష రాజకీయాలు చేయను.

తరువాయి 2వ పేజీలో...

# ముంచెత్తిన వాన

**హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి):** హైదరాబాద్ నగరాన్ని గురువారం కురిసిన కుండపోత వాన ముంచెత్తింది. సాయంత్రం ఒక్కసారిగా ఆకాశానికి చిల్లు పడినట్టు కురిసిన వర్షానికి మహానగరం తడిసి ముద్దయింది. దాదాపు గంటపాటు ఏకధాటిగా దంచి కొట్టిన వానకు జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. దారి కనిపించనంతగా కురిసిన వానతో ఎక్కడికక్కడ గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయింది. అత్యధికంగా శేరిలింగంపల్లిలో 12.35 సెం.మీ.ల వర్షపాతం నమోదైంది.

తరువాయి 2వ పేజీలో...



చెరువులను తలపించిన హైదరాబాద్ రహదారులు

గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్

అత్యధికంగా శేరిలింగంపల్లిలో 12.35 సెం.మీ.ల వర్షపాతం

## కాంగ్రెస్ పార్టీ ప్రజలను
# మోసగిస్తోంది



- రాహుల్ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంపు అంటున్నారు
- కామారెడ్డి డిక్లరేషన్‌లో ఈ షరతు ఉందా? : బీఆర్ఎస్ నేత కేటీఆర్
- వెంటనే అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి

**హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి):** బీసీ రిజర్వేషన్ల వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, వాటికి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్న హస్తం పార్టీ, ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే ఇస్తామని రేవంత్‌రెడ్డి మాట మార్చారని ఆరోపించారు. బీసీ డిక్లరేషన్‌లో ఈ షరతు ఉందా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి తెలంగాణ ఏర్పాటుతోనే తిరిగి వస్తానని ప్రకటించి రాష్ట్రాన్ని సాధించారని, మరి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి బీసీల రిజర్వేషన్లు సాధించాడా? లేదా? అనేది చెప్పాలని కేటీఆర్ సవాలు విసిరారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎగిరెగిరి పడుతూ కాంగ్రెస్ పార్టీకి వంత పాడుతున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు.. ఈ ప్రభుత్వం రెండున్నరేండ్లే ఉంటుందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని.. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క అధికారి లెక్క తేలుస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత కూడా సీఎం కేసీఆర్ పేరు తీయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఉండలేకపోతున్నారని, ఆయనకు కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బీసీ డిక్లరేషన్‌లోని ఇతర హామీలను పూర్తిగా పక్కనబెట్టిందని ఆరోపించారు. 'ప్రధాని మోదీతో, రాహుల్ గాంధీతోనూ రేవంత్‌రెడ్డి చేస్తున్నది డ్రామా, చంద్రబాబు కోసం తెలంగాణ ప్రయోజనాలను పక్కనబెడుతూ ఆయన చేస్తున్నది డ్రామా, చివరికి కాంగ్రెస్ పార్టీలో చివరిదాకా ఉంటానని రేవంత్ చెబుతున్న మాటలు కూడా డ్రామానే' అని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రేవంత్ జడ్పీటీసీ కాకముందే మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి పట్ల నియోజకవర్గంలో ఓడిపోయిన అభ్యర్థిని వేదికపై కూర్చోబెట్టి ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని కేటీఆర్ ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...



## ఎన్నికల సంఘం, బీజేపీ
# కుమ్మక్కు

- ఒక్క సెగ్మెంట్‌ను పరిశీలిస్తేనే.. 1,00,250 తప్పుడు ఓట్లు తేలాయి
- ప్రజాస్వామ్యంపై ఇదో అణు బాంబు
- న్యాయవ్యవస్థ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 7 : ఎన్నికల అవకతవకలపై అణుబాంబు ప్రయోగిస్తానని ఇటీవల ప్రకటించిన రాహుల్ గాంధీ.. దీనికి సంబంధించి గురువారం ఢిల్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్(పీపీటీ) ఇచ్చారు. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఒక్కచోట పరిశీలిస్తేనే అనేక అక్రమాలు బయటపడ్డాయని చెప్పారు. దేశవ్యాప్తంగా చాలాచోట్ల ఇలా 'ఓట్ల చోరీ'కి పాల్పడి.. లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నారని ఆరోపించారు. ఇవన్నీ బయటపడతాయనే తాము ఎన్నిసార్లు అడిగినా ఎన్నికల సంఘం డిజిటల్ ఓటర్ల జాబితాలు, సీసీకెమెరా పుటేజీలు ఇవ్వకుండా ఆధారాలను నాశనం చేస్తోందని ఆరోపించారు.

**పక్కా అనుకున్న చోట్ల ఓటమితో సందేహం**

2024 సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటకలో 16 లోక్‌సభ సీట్లు గెలుస్తామని తమ అంతర్గత సర్వేలో తేలిందని, కానీ 9 సీట్లే వచ్చాయని రాహుల్ చెప్పారు. తాము పక్కాగా గెలుస్తామనుకున్న స్థానాల్లో ఓటమితో సందేహం వచ్చి బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలో పరిశీలన జరిపామన్నారు. "బెంగళూరు సెంట్రల్‌లో బీజేపీ 32,707 ఓట్ల ఆధిక్యతతో గెలిచింది. కానీ ఈ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క మహదేవపురలో తప్ప మిగతా ఆరింటిలో కాంగ్రెసకే ఆధిక్యం వచ్చింది. 82వేలకుపైగా మెజారిటీ కాంగ్రెసకే ఉంది. ఒక్క మహదేవపురలో మాత్రం బీజేపీకి ఏకంగా 1,14,046 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. దీనిపై సందేహంతో లోతుగా పరిశీలన జరిపాం. అక్కడి 6.5 లక్షల ఓట్లలో 1,00,250 తప్పుడు ఓట్లు ఉన్నట్టు గుర్తించాం" అని రాహుల్ చెప్పారు.

**ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే కుట్ర**

దేశంలో ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే ప్రక్రియలో ఎన్నికల కమిషన్ భాగమైందని రాహుల్ ఆరోపించారు. ఒక్క అసెంబ్లీ స్థానంలోనే ఇన్ని అక్రమాలు జరిగితే.. దేశమంతటా ఎంతగా అవకతవకలు చోటు చేసుకున్నాయో తెలిసిపోతోందని పేర్కొన్నారు. ఈ అక్రమాలకు ఓటర్ల జాబితాలు, సీసీ కెమెరా ఫుటేజీలే పక్కా సాక్ష్యాలని చెప్పారు. కానీ సీసీ కెమెరా ఫుటేజీలను బయటపెట్టకుండా కావాలనే నిబంధనలను

తరువాయి 2వ పేజీలో...



## అప్పులు తేర్చేందుకు
# మళ్లీ అప్పులు

అధఃపాతాళానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ!

గతంలో హెూల్‌సేల్‌గా.. ఇప్పుడు రిటైల్‌గా అవినీతి

కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి):** అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో వైఫల్యంతో, చేతకానితనంతో, అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అధ:పాతాళానికి తొక్కేశారని సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పైకి మాత్రం గురివింద గింజలాగా తన అసమర్థతను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గురువారం ఢిల్లీలో ప్రెస్‌మీట్ లో కేంద్రమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నంలో కేంద్రం, బీజేపీ, ప్రధాని మోదీ మీద విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఇచ్చిన హామీలకు రేవంత్‌తోపాటు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ పూర్తి బాధ్యత వహించాలన్నారు. డిక్లరేషన్ పేర్లతో బీసీల కోసం ఏమీ చేయకుండానే ఢిల్లీ బాటపట్టి, అర్థంలేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ 18 నెలల్లో ఢిల్లీ ప్రదక్షిణ తప్ప తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రేవంత్, రాహుల్ అద్దాలమేడలో కూర్చుని ఇతరులపై రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

**గెలిపించుకునే సత్తా రాహుల్‌గాంధీకి లేదు**

మోదీని గద్దె దించేందుకు శిలాశాసనం రాస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలో గెలిచినా రాహుల్ ఏం చెప్పి నా చేసేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. తిరిగి గెలిపించుకునే సత్తా కాంగ్రెస్‌కు, రాహుల్‌గాంధీకి లేదని కుండబద్దలు కొట్టారు.

# ఫిరాయింపు తప్పని సుప్రీం తీర్పిచ్చినా మేం సేఫే

మొదటి పేజీ తరువాయి...

నాకా అవసరం లేదు. కేసీఆర్ లాగా బిట్టర్ పాలిటిక్స్ నాకు రావు" అన్నారు. ఈవీఎంల్లో అవకవతకలు, ఓట్ల గల్లంతు అంశాలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. తాను కొడంగల్‌లో పోటీ చేసినప్పుడూ 15 వేల ఓట్లు మాయం చేశారని ఆరోపించారు. ఓటరు లిస్టులో ఓట్లు ఉన్నాయని, బూత్‌లోకి వెళితే మాయమయ్యాయని చెప్పారు. పోలింగ్ బూత్‌కు వెళితే, మరోచోటికి వెళ్లాలని చెబుతారని, అక్కడికి వెళితే మరో చోటికి వెళ్లమని అంటారని, ఇలా తిప్పడం ద్వారా ఓట్లు వేయకుండా చూస్తారని తెలిపారు. కుటుంబంలో ఐదు ఓట్లు ఉంటే రెండు మాయం చేయడం మరో పద్ధతి అన్నారు.

**దుప్పటి కప్పుకొని పడుకొన్నా మాదే అధికారం**

రాష్ట్ర ప్రజలు తమ పరిపాలన పట్ల ఎంతో సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకొన్నా మళ్లీ తమదే అధికారం అని తేల్చిచెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సునాయసనంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒకసారి గెలిచిన తర్వాత అందరి ఇళ్లల్లోకి తొంగి చూడాలని, ప్రతి విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తే మళ్లీ గెలవడం కష్టమేనని బీఆర్ఎసను ఉద్దేశించి అన్నారు. వరుసగా రెండు, మూడు సార్లు గెలిచిన వాళ్లు తమ పని తాము చేసుకుంటూ వెళ్లే రకమని, అందుకే వాళ్లు మళ్లీ మళ్లీ విజయం సాధిస్తున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలకు నైతికత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. వాళ్లు నైతికత పేరెత్తితే అది కూడా ఆత్మహత్య చేసుకుంటుందని చెప్పారు. పార్టీ ఫిరాయిస్తే వేటు పడుతుందని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే తమకే మంచిదని రేవంత్ రెడ్డి తెలిపారు. తమకున్న 65 మంది ఎమ్మెల్యేలు తమతోనే ఉంటారని అన్నారు. బిహార్ ఎన్నికలతోపాటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు.

**బీజేపీ, బీఆర్ఎస్సే అడ్డు**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే అడ్డుపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల పెంపునకు కనీస నైతిక మద్దతు తెలపకుండా బీఆర్ఎస్, రిజర్వేషన్లు 50 శాతానికి మించిపోతాయంటూ బీజేపీ బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని సీఎం మండిపడ్డారు. గురువారం ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపామని, ఆయన ఆమోదముద్ర వేయకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపారని తెలిపారు. ఆ బిల్లులను ఆమోదించాలని విన్నవించేందుకు తాము రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలవడానికి పది రోజుల క్రితమే అవకాశం అడిగామన్నారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా.. రాష్ట్రపతిని కలిశారని, వారిద్దరి ఒత్తిడితోనే తమకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ లభించలేదని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలంటే మోదీని గద్దె దించడం ఒక్కటే మార్గమని చెప్పారు. బీజేపీది తొలి నుంచి బీసీ వ్యతిరేక వైఖరేనని రేవంత్‌రెడ్డి అన్నారు. మండల్ కమిషన్ సిఫారసుల అమలును అడ్డుకొనేందుకు బీజేపీ కమండల్ యాత్ర(రథయాత్ర)ను ప్రారంభించిందని చెప్పారు. మన్మోహన్ హయాంలో ఉన్నత కేంద్రీయ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చినపుడు యూత్ ఫర్ ఈక్వేషన్ పేరుతో అడ్డుకొనే ప్రయత్నం చేసిందన్నారు. ప్రస్తుతం ముస్లింల సాకుతో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటోందని ఆరోపించారు. 2017లో రాజస్థాన్‌లో అబ్దుల్ సత్తార్ అనే ముస్లిం వ్యక్తి ఓబీసీ కోటాలో ఐఏఎసకు ఎంపికయ్యారని, 1971 నుంచి నూర్‌బాషా తదితరులకు బీసీ రిజర్వేషన్ల ఫలాలు అందాయని ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చామని మోదీ ఒక ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బీజేపీతో అంటకాగుతూ బీఆర్ఎస్ ఓబీసీ రిజర్వేషన్లకు శిఖండిలా అడ్డుపడుతోందని ఆరోపించారు.

**పీఏసీతో భేటీ తర్వాత కార్యాచరణ.**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అన్ని ప్రయత్నాలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇక ముందు ఏం చేయాలనే దానిపై హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత రాజకీయ వ్యవహారాల కమిటీ(పీఏసీ)తో భేటీ అవుతామని చెప్పారు. మంత్రులు, పీఏసీతో చర్చించిన తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. "మూడు రోజులుగా ఢిల్లీలో అన్ని ప్రయత్నాలు చేశాం. మంత్రివర్గంతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం ఢిల్లీలోనే ఉన్నాం. ధర్నాకు ఇండియా కూటమిలోని 100 మంది ఎంపీలు హాజరై మద్దతు తెలిపారు. పార్లమెంటులో చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసిపుచ్చుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరంగా చిత్తశుద్ధితో అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేశాం. కేంద్రం నుంచి ఏ మాత్రం సహకారం లభించడం లేదు. తక్షణమే ఆ బిల్లులను ఆమోదించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేస్తున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు. శిబు సోరెన్ అంత్యక్రియలు, ఓ కేసులో జార్ఖండ్ వెళ్లాల్సి రావడం వల్లే రాహుల్ జంతర్ మంతర్ ధర్నాకు రాలేక పోయారని రేవంత్ వివరించారు. ఆయనకు బీసీల సమస్యపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే కుల సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తమ ప్రజెంటేషన్‌ను నాలుగు గంటలు సావధానంగా విన్నారని చెప్పారు. తెలంగాణ నమూనాను దేశమంతా తెలియజేసేందుకు తలకటోరా స్టేడియంలో జాతీయ స్థాయి సదస్సు పెట్టి వివరించారని గుర్తు చేశారు. రాహుల్ రాలేదని అంటున్న బీజేపీ నేతలు బీసీల కోసమైనా ధర్నా స్థలానికి రావొచ్చు కదా? అని ప్రశ్నించారు. పది రోజుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన బీజేపీకి బీసీ రిజర్వేషన్లపై ఎందుకు మనసు రావడంలేదని అడిగారు. చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులోనే పూర్తి చేయొచ్చన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాదనలు చెట్టుకింద ప్లీడర్‌లా, గల్లీ లీడర్‌లా ఉన్నాయని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ముస్లింలు ముఖ్యమం త్రులు కావద్దనేలా ఆయన మాట్లాడటం సరికాదన్నారు. ముస్లింలనురాష్ట్రపతు లు, ముఖ్యమంత్రులను చేసిన చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు. ముస్లింలను తొలగిస్తే రిజర్వేషన్లు పెంచుతామని బీజేపీ నాయకులు చెబుతున్నారని, ఎలా తొలగిస్తారో? ఎలా పెంచుతారో? చేసి చూపించాలని సవాలు విసిరారు.

**మోదీ అపాయింట్మెంట్ ఇవ్వలేదు...** బీసీ రిజర్వేషన్లపై ప్రధాని అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రిజర్వేషన్లతో కేంద్ర హోంశాఖతో సంబంధం లేనందున అమిత్ షా అపాయింట్మెంట్ కోరలేదని చెప్పారు. రిజర్వేషన్ల అమలుపై త్వరలోనే బీసీ సంఘాలు, బీసీ భాగస్వాములతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. గురువారం రాత్రి రాహుల్‌గాంధీ కొంతమంది ఆత్మీయులకు విందు ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆ విందుకు హాజరయ్యారు.

**మా ముందు 3 మార్గాలు**

42 శాతం రిజర్వేషన్ల అమలుకు చివరి వరకు ప్రయత్నిస్తామని, కుదరని పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం మీడియా ప్రతినిధులతో రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. రిజర్వేషన్ల అమలుకు తమ వద్ద మూడు మార్గాలు ఉన్నాయన్నారు.

50 శాతం సీలింగ్‌కు అనుగుణంగా గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వడం ఒక మార్గమని చెప్పారు. జీవోపై ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గమని చెప్పారు. దీనివల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతాయని, గ్రామాల్లో వ్యవస్థలు కుప్ప కూలుతాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆపితే రాష్ట్రానికే నష్టమన్నారు. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని తాము అమలు చేయడమే కాకుండా ఇతర పార్టీలను కూడా అమలు చేసే విధంగా ఒత్తిడి తెస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగిస్తోంది

మొదటి పేజీ తరువాయి...

తమ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యామని, కాంగ్రెస్ పార్టీ చెప్పిన కాకమ్మ కథలను ప్రజలు నమ్మి దుర్మార్గులకు ఓటు వేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ హయాంలో తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారించడం వల్ల పార్టీ కార్యకర్తలకు కాస్త విస్మరించిన మాట నిజమేనని కేటీఆర్ అంగీకరించారు. మళ్లీ అధికారంలోకి రాగానే కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి నేత, కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కష్టపడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉన్నంత కాలం గులాబీ కండువా ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను మట్టికరిపించి మళ్లీ కేసీఆర్‌ని సీఎంగా ఎన్నికుందామని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏపార్టీలోఉన్నారో చెప్పుకో లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కండువాలు కప్పుకొని ఇప్పుడు దేవుడి కండువాలు కప్పుకున్నామని అబద్ధాలు చెబుతున్నారని పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని కేటీఆర్ చెప్పారు.

**స్థానిక ఎన్నికల్లో ఖర్చుకు కాంగ్రెస్ అడ్డగోలు నిధులు**

స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, కాంగ్రెస్ నాయకులు గత 20 నెలలుగా సంపాదించిన అడ్డగోలు అవినీతి పైసలను ప్రజలకు భారీగా పంచబోతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు తగ్గాలంటే, అధికారులు ప్రజల మాట వినాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో కరెంటు కోతలు, ఎరువుల కొరత, గ్రామాలు సంక్షోభంలోకి పోవడం, పట్టణాల్లో పాలన పడకేయడం వంటి అన్యాయాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనతో తెలంగాణ మళ్లీ పదేండ్లు వెనక్కి వెళ్లిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ రైతుభరోసా పథకాన్ని నిలిపేస్తోందని జోష్యం చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోని వ్యక్తిగాని, వర్గం గాని ఒక్కటి కూడా లేదని కేటీఆర్ విమర్శించారు.

**నిరుద్యోగ హామీలపై పోస్టర్**

కాంగ్రెస్ హయాంలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగ యువత ఆశలపై ప్రభుత్వం నీళ్లు జల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం నేటి వరకు తన హామీలను అమలు చేయలేదన్నారు. యువతను మోసం చేయడానికి కాంగ్రెస్ విడుదల చేసిన యూత్ డిక్లరేషన్, 420 హామీలు, జాబ్ క్యాలెండర్ వంటి హామీలు నెరవేరలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్వీ రూపొందించిన ప్రత్యేక గూగుల్ స్కానర్ పోస్టర్‌ను గురువారం కేటీఆర్ హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న నివాసంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా కాంగ్రెస్ మ్యానిఫెస్టో, యూత్ డిక్లరేషన్, 420 హామీలు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చేసిన హామీల వీడియోలు అన్ని ఒకే చోట పొందుపరిచామని, ఈ కోడ్ ద్వారా ప్రజలకు నిజాలు తెలుసుకొనే వీలుంటుందని బీఆర్ఎస్వీ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి, యువతను మోసం చేసిన తీరును గమనించి, తక్షణమే తమ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టర్‌ను బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్ నాయక్ రూపొందించినట్టు బీఆర్ఎస్వీ నేతలు చెప్పారు.

# అప్పులు తేర్చేందుకు మళ్లీ అప్పులు

మొదటి పేజీ తరువాయి...

మోదీకి సవాల్ విసరడం అంటే సూర్యుడిపై ఉమ్మేసినట్టేనని హెచ్చరించారు. తెలం గాణలో ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్‌కు మరణ శాసనం రాశారని పేర్కొన్నారు. సోనియా కుటుంబాన్ని పొగడటానికి, ప్రధానిని తిట్టేందుకే జంతర్‌మంతర్ సభ పెట్టారని, సభ వైపు పార్టీ అగ్రనేతలు కనీసం కన్నెత్తి కూడా చూడలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టకుండ అవినీతిలో మాత్రం బీఆర్ఎస్‌తో పోటీ పడుతున్నారం టూ ఆరోపించారు. నాడు కేసీఆర్ హోల్ సే ల్‌గా అవినీతి చేస్తే.. కాంగ్రెస్ పార్టీ రిటైల్‌గా అవినీతికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అవినీతిలో, అప్పుల్లో అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ముస్లిం రిజర్వేషన్ ఇచ్చేందుకు**

గతంలో కేసీఆర్ 12 శాతం ముస్లిం రిజర్వేషన్ ఇచ్చేందుకు అనేక రకాల కుట్రలు చే శారని ఆరోపించారు. ఇవాళ 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 32 శాతానికి తగ్గించేందు కు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన 42 శాతం ఉండాల్సిన బీసీ రిజర్వేషన్లకు అన్యాయం చేశారన్నారు. అందులో 10 శాతం ముస్లింలను చేర్చారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ గత ఎన్నికల్లో బీసీలకు 50 సీట్లు రిజర్వ్ చేస్తే, ఇందులో 31 మంది నాన్-బీసీలు గెలిచారని, ఇలాంటి పరిస్థితుల్లో బీసీలకు ఎలా న్యాయం చేస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒవైసీ కుటుంబానికి సీ ఎం పదవి ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని వాపోయారు. ముస్లింలకు ఏ విధంగా 10% రిజర్వేషన్లు ఇస్తారని ప్రశ్నించారు. బీసీల పేరుతో మతపరమైన రిజర్వే షన్లు ఇస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు.

**పదవుల కోసం పార్టీ మారం**

ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, దానిని మళ్లీ రాష్ట్రపతికి పంపాల్సిన అవసరం ఉండదన్నారు. చట్ట, న్యాయపరమైన అంశాలపై అ నుమానాలుంటేనే రాష్ట్రపతి సూచన కోసం పంపిస్తారని పేర్కొనారు. అవసరాల కోస మో, పదవుల కోసమో పార్టీలు మారే అలవాటు తమకు లేదన్నారు. రాష్ట్రపతిపై ఓ మహిళా మంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంత్రి వ్యాఖ్యలపై సోనియాగాంధీ బేషరతుగా క్షమాపణలు చె ప్పాలని డిమాండ్ చేశారు. మోదీని రేవంత్ కన్వర్టెడ్ బీసీ అన్నారని, మరి మీరు కన్వర్టెడ్ కాంగ్రెస్ సీఎంవా అని ప్రశ్నించారు. కాంగ్రె స్ అధికారంలో ఉన్నప్పుడే మోదీ కులాన్ని బీసీల్లో చేర్చారని, అదే సమయంలో విశ్వబ్రాహ్మణ కులాన్ని బీసీల్లో, బంజారాలను ఎస్టీల్లో చేర్చారని, వారిని కూడా కన్వర్టెడ్ కులాల వారు అని అనగలరా అని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణిహారం

మొదటి పేజీ తరువాయి...

నీటిపారుదలశాఖకు సంబంధించి.. వరంగల్-ఖమ్మం సెక్షన్‌లో ఎన్‌హెచ్-153జీ పరిధిలోని ప్యాకేజీ 2లో చెరువుల అంశాన్ని ఎన్‌హెచ్ అధికారులు మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. మహబూబాబాద్, నెల్లికుదురు ప్రాంతంలో చెరువుల సమస్యలు, దాంతో పాటు హై లెవల్ బ్రిడ్జి ప్రతిపాదనల గురించి వివరించారు. ఎన్‌హెచ్-30 సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రోడ్డుతో పాటు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు సంబంధించి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన.. ఇరిగేషన్ శాఖ నుంచి ఇబ్బందులేవైనా ఉంటే సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 12 ఎన్‌హెచ్ ప్రాజెక్టులకుగాను.. 6 ప్రాజెక్టులు అటవీ శాఖ అనుమతులులేక పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలపగా.. ఆ అనుమతుల కోసం అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. కల్వకుర్తి-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా ఉన్నారని, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేస్తే గొప్ప ప్రాజెక్టు పూర్తి చేసిన వారమవుతామన్నారు.

విద్యుత్‌శాఖకు సంబంధించి 220కేవీ, 400కేవీ లైన్ సమస్యలతోపాటు, 33కేవీ, 11కేవీ లైన్ షిఫ్టింగ్ సమస్యలున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి ఆయన.. ఏయే ప్రాంతాల్లో ఏ సమస్య ఉందో వివరాలు ఇవ్వాలని అడిగారు. సమస్యలను పరిష్కరించే బాధ్యతను విద్యుత్ శాఖ అధికారి ముషారఫ్ ఆలీకి అప్పగించారు. గనులశాఖ నుండి కొన్ని అనుమతులు రావాల్సి ఉందని అధికారులు తెలపగా.. ఆ పనులు వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని సంబంధిత అధికారి శ్రీధర్‌కు మంత్రి సూచించారు. ప్రధానంగా భూసేకరణలో రెవెన్యూశాఖకు సంబంధించిన సమస్యలే ఎక్కువగా ఉన్నాయని.. వాటిని వెంటనే పరిష్కరించేందుకు సీసీఎల్ఏ కమిషనర్ లోకేషకుమార్ కృషి చేయాలన్నారు. కొన్నిచోట్ల సున్నిత అంశాలు ఉంటాయని వాటి పట్ల మానవతా దృక్పథంతో మెలగాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన మంత్రి.. ఇక నుండి తరచుగా సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. 18న మరోమారు భేటీ అవుదామని, ఆ సమావేశానికి జిల్లా కలెక్టర్లు హాజరు అయ్యేలా చూడాలని సూచించారు. అన్నిశాఖల అధికారులూ సమన్వయంతో పనిచేస్తేనే టాస్క్‌ఫోర్స్ బాగా పనిచేసినట్టు అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్రాభివృద్ధే ముఖ్యమన్న ఆయన.. రాష్ట్ర ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం త్వరలో ప్రధాని మోడీని కలుస్తామని వెల్లడించారు.

**కలెక్టర్లు, ఎస్పీలనూ కేటీఆర్ తిడుతున్నారు**

"కలెక్టర్లను, ఎస్పీలను సైతం కేటీఆర్ తిడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 20 నెలలకే.. 'డైరీలో రాసుకుంటున్నాం' అంటున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మా కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పడ్డారు. మేము డైరీలు రాయాలంటే ఎన్నో పేర్లు రాసుకోవాల్సి ఉండేది" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కానీ, తామెప్పుడూ అలా చేయలేదన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ భేటీ అనంతరం సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. గత పాలనలో పదేళ్ల పాటు జరిగిన అవినీతిపై కమిషన్ల ద్వారా విచారణ చేయిస్తున్నామని.. హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించి 12న కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని, వచ్చే వారం హ్యామ్‌రోడ్లకు టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. తొలిదశలో రూ.6వేల కోట్లతో మూడేళ్లలో మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గడ్కరితో సమావేశం జరిగిందన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఈ నెలలో క్యాబినెట్‌లో ఆమోదం లభిస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. విజయవాడకు ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు చేస్తారన్నారు. అలాగే.. బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో చేసిన ధర్నా విజయవంతమైందన్నారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించినప్పుడు ఆయన మౌనం వహించారు. బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి తనది కాదన్న కోమటిరెడ్డి.. ఉమ్మడి నల్గొండజిల్లా అభివృద్ధే తన లక్ష్యమన్నారు. సినీ కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై శుక్రవారం చర్చిస్తామన్నారు.

# ముంచెత్తిన వాన

మొదటి పేజీ తరువాయి...

నగరంలోని ప్రధాన రహదారులన్నీ నదులను తలపించగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం బీభత్సం సృష్టించడంతో వాహనదారులు, ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకు పోయారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో నగరాన్ని కారుమబ్బులు కమ్మేసి, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ప్రారంభమైంది. ఖైరతాబాద్, అమీర్‌పేట, పంజాగుట్ట, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఎల్బీనగర్, సికింద్రాబాద్, పాతబస్తీ సహా దాదాపు అన్ని ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. మెహిదీపట్నం నుంచి లింగంపల్లి, సికింద్రాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఖైరతాబాద్, అమీర్‌పేట మైత్రీవనం కూడళ్లు చిన్నపాటి చెరువులను తలపించాయి. అనేక అపార్ట్‌మెంట్ల సెల్లార్లలోకి నీరు చేరి వాహనాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో అంధకారం అలుముకుంది. వర్ష బీభత్సం నేపథ్యంలో జీహెఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్, జలమండలి, పోలీసు బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. నగరంలో గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీటిని తోడేసే పనులను ముమ్మరం చేశాయి. సహాయక చర్యలపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ నగరానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిందని, రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బల్దియా కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు.

**నమోదైన వర్షపాతం వివరాలు**

శేరిలింగంపల్లి- 12.35 సెం.మీ., ఖైరతాబాద్- 11.13 సెం.మీ., ఖైరతాబాద్-10.85 సెం.మీ.,గండిపేట్-10.68 సెం.మీ., సరూర్ నగర్-10.60సెం.మీ., ఖైరతాబాద్- 10.40 సెం.మీ.లుగా నమోదైంది.

**అత్యవసరమైతేనే బయటికి రండి: మేయర్ విజయలక్ష్మి**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కు రుస్తాయని వాతావరణ కేంద్రం ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. జోనల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ విభాగాల ఉన్నతాధికారులు, డిప్యూటీ కమిషనర్లతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని సూచించారు.

**పిడుగుపాటుకు ఇద్దరికి గాయాలు**

కుమ్రంభీం ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం దంచి కొట్టిం ది. కౌటాల మండలం బోధన్ పల్లి గ్రామంలోని పులబోయిన మల్లేష్, ధోని అభిపై పిడుగు పడటంతో గాయాల పాలయ్యారు. మల్లేష్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటి పిల్లర్ పని జరుగుతుండగా వర్షం కురిసింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న మల్లేష్, అతడి స్నేహితుడు ధోనిపై పిడుగు పడింది. మల్లేష్ ఎడమ కాలుకు తీవ్రంగా గాయాలు కాగా అభికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. కాగా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణంలోని కాలనీల రోడ్లు జలమయం అయ్యాయి.

**పొంగిన బుగ్గ వాగు**

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో కొన్నిచోట్ల మోస్తరు వర్షం కురిసింది. డోర్నకల్ మండలంలో కురిసిన వర్షానికి డోర్నకల్ గ్రామాల మధ్య బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి. దీనితో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

**మరో నాలుగు రోజులు వర్షాలే!**

రానున్న నాలుగు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్రవారం నల్లగొండ, యాదాద్రి భువనగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కురుస్తాయని సూచించింది. శనివారం నల్గొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఈమేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కు

మొదటి పేజీ తరువాయి...

కూడా మార్చారని విమర్శించారు. "ఎన్నికల సంఘం, కేంద్రంలో అధికారంలో ఉన్నపార్టీ కలసి చేసిన ఈ నేరపూరిత మోసం దేశ ప్రజలకు తెలియాలి. ఇది మన రాజ్యాంగానికి, జాతీయ జెండాకు వ్యతిరేకంగా జరిగిన నేరపూరిత కుట్ర" అని రాహుల్ మండిపడ్డారు. ఈ వ్యవహారంలో న్యాయ వ్యవస్థ కల్పించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**పక్కా ప్రణాళిక ప్రకారం మోసం..**

అంతా పక్కాప్రణాళిక ప్రకారం ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. "సాధారణంగా పాలక పక్షాలపై ప్రజా వ్యతిరేకత ఉంటుంది. మీడియాలో అది కనిపిస్తుంది. కానీ బీజేపీ విషయంలో అలా జరగదు. ప్రజావ్యతిరేకతే లేనట్టుగా మెజారిటీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తుంది. ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్ కూడా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఉంటాయి. అందుకు తగినట్టుగానే బీజేపీకి అనూహ్యంగా ఓట్లు వస్తాయి. లాడ్లీ బెహనా, పుల్వామా ఘటన వంటివి చూపి బీజేపీ గెలిచిందంటూ ప్రచారం చేస్తారు. ఎన్నికలు నెలల తరబడి జరుగుతాయి. షెడ్యూల్‌ను ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తారు. భారీగా ఓట్ల చోరీ జరుగుతుంది" అని ఆరోపించారు. హరియాణా, మహారాష్ట్రలో ఇలాగే ఫలితాలు తారుమారు అయ్యాయన్నారు. మహారాష్ట్రలో ఐదేళ్లలో నమోదైన ఓటర్ల కంటే ఎక్కువగా.. 5 నెలల్లో కోటి మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారని గుర్తు చేశారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా, పార్లమెంట్‌లో ప్రస్తావించినా పట్టించుకునేవారే లేరన్నారు. మహారాష్ట్రలో సాయంత్రం 5.30 తర్వాత పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగిందని ఈసీ చెప్పిందని... కానీ పెద్దగా క్యూలేవీ లేవని తమ కూటమి భాగస్వామ్య పార్టీలన్నింటికీ తెలుసని రాహుల్ స్పష్టం చేశారు. దీనిపై సందేహంతో సీసీ కెమెరా ఫుటేజీలు ఇవ్వాలని అడిగితే.. ధ్వంసం చేశామని ఈసీ చెప్పిందని గుర్తు చేశారు.

**సంతకంతో సాక్ష్యాలు ఇవ్వండి: ఈసీ**

ఓట్ల చోరీ ఆరోపణలపై సంతకంతో కూడిన డిక్లరేషన్, సాక్ష్యాలను తమకు అందజేయాలని కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాహుల్ గాంధీకి లేఖ రాశారు. తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే తాను బహిరంగంగానే వివరాలు వెల్లడించానని, దానిని ప్రమాణం చేసి చెప్పినట్టుగానే తీసుకోవాలని రాహుల్ చెప్పారు. కాగా.. రాహుల్ నివాసంలో గురువారం సాయంత్రం ఇండి కూటమి నేతలతో విందు భేటీ జరిగింది. 25 పార్టీలకు చెందిన 50 మంది నేతలు ఇందులో పాల్గొన్నారు. బిహార్‌లో 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమీక్ష', ఎన్నికల సంఘంపై 'ఓట్ల చోరీ' ప్రజెంటేషన్‌పై చర్చించారు.

**రాహుల్‌ది కుటిల మోసం: బీజేపీ**

ఎన్నికల కమిషన్‌పై రాహుల్ ఆరోపణ కాంగ్రెస్ కుట్రలో భాగమని బీజేపీ విమర్శించింది. మోదీపై విశ్వాసంతో ప్రజలు ఓట్లు వేస్తున్న విషయాన్ని గౌరవించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. రాహుల్ తీరు రాజ్యాంగాన్ని నాశనం చేసే కుట్ర అని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు.

**నేడు బెంగళూరులో నిరసన ప్రదర్శన**

'ఓట్ల చోరీ'కి సంబంధించి శుక్రవారం బెంగళూరులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఇతర నేతలతో కలసి నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని రాహుల్ తెలిపారు. 'ఓట్ అధికార్ ర్యాలీ' పేరిట ఈ సభను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి బెంగళూరులోని ఫ్రీడం పార్కులో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సభ ముగిశాక స్థానిక ఎన్నికల కమిషన్ కార్యాలయానికి పాదయాత్రగా వెళ్లి వినతిపత్రాన్ని సమర్పించనున్నారు.

**డిజిటల్ జాబితాలు ఎందుకు ఇవ్వట్లేదు?**

కంప్యూటర్లలో సులువుగా విశ్లేషించేందుకు వీలుగా డిజిటల్ ఓటర్ల జాబితాలను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే నిరాకరించిందని రాహుల్ తెలిపారు. అందులో మతలబు ఏమిటని నిలదీశారు. వేలకొద్దీ పేజీలతో కూడిన జాబితాలను ఈసీ ఇచ్చిందని.. దీనితో 30, 40 మంది ఆరు నెలల పాటు రాత్రింబవళ్లు కష్టపడి.. ఒక్కో ఓటర్ పేరు, చిరునామా, ఫొటోలను పరిశీలించారని చెప్పారు. భౌతికంగా పరిశీలిస్తేనే ఇన్ని అక్రమాలు బయటపడ్డాయని.. డిజిటల్ జాబితాలిస్తే దేశవ్యాప్తంగా జరిగిన 'ఓట్ల చోరీ' అంతా బహిర్గతం అవుతుందని పేర్కొన్నారు.



గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

3

శుక్రవారం, ఆగస్టు 8, 2025


## చర్లపల్లి హనుమాన్ ఆలయంలో భగవద్గీత పుస్తకాల పంపిణీ



ఎండపల్లి, ఆగస్టు 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామం లో గురువారం రోజున హనుమాన్ ఆలయం లో ఆనే మనీషా–రాజు దంపతుల చిన్న కుమార్తె రిషిక పుట్టిన రోజు సందర్భంగా వారు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆనే మనీషా–రాజు మాట్లాడుతూ భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేయడం అంటే ఈ పవిత్ర గ్రంథాన్ని వీలైనంత ఎక్కువ మందికి అందించడం తద్వారా దాని బోధనలను పంచుకోవడం అని ఈ భగవద్గీత చదవడం వలన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచుకోవడం జీవితాన్ని మెరుగు పరుచుకోవడం భక్తిని పెంపొందించుకోవడం సమాజానికి సేవ చేయడం అనే మంచి విష యాలు ఈ భగవద్గీత ద్వారా తెలుసుకోవచ్చు అని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేయడం అనేది చాలా గొప్ప ఆలోచన అని పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు నాయకులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారని జెల్ల శ్రీనివాస్ తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాయికల్ లో ముందుగా రక్షాబంధన్ వేడుకలు

(రాయికల్ ఆగష్టు 07 ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం ముందుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చిన్నారులు వివిధ రకాలైన వృత్తుల వేషధారణలో వచ్చి అలరించారు. పాఠశాల ప్రిన్సిపల్ జే వేణుగోపాల్ రావు గారు మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల అనుబంధమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజం కోసం పాటుపడాలని



విద్యార్థులకు సూచించారు. రక్షా బంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఇది సోదర ప్రేమ, రక్షణ మరియు బాధ్యతలను గుర్తుచేసే ఒక ముఖ్యమైన సందర్భం. ఈ పండుగను జరుపుకోవడం ద్వారా, మనం మన కుటుంబ సంబంధాలను బలోపేతం చేసుకోవాలి, అలాగే సమాజంలో సోదర భావాన్ని పెంపొందించుకోవాలి. మనదేశంలో ఇంత ప్రశాంతంగా ప్రతి ఒక్కరు జీవిస్తున్నారంటే దానికి నిరంతరం శ్రమించే కొన్ని వృత్తులు వారి త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి దేశ రక్షణకై సమాజ సేవకై పాటుపడాలని వివరిస్తూ రక్షాబంధన్ సందర్భంగా ప్రతి విద్యార్థి తన ఇంటి వద్ద ఒక మొక్కను నాటాలని ప్రిన్సిపల్ వేణుగోపాల్ రావు విద్యార్థులకు సూచించారు తదనంతరం తరగతి విద్యార్థులు అందరూ ఒకరికి ఒకరు రాకి కట్టుకొని నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గారు జే తిరుపతి రావు ప్రిన్సిపల్ జె వేణుగోపాల్ రావు ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ కమిషనర్ మోహన్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 07(ప్రజా కలం)వివిధ వార్డులో పట్టణ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు.ఒక మార్పు – అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని 11 వ వార్డులో చర్చి వద్ద చాలా రోజుల నుండి మురికి నీరు వెళ్లడానికి ఇబ్బంది ఉన్నందున సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, ఎమ్మార్వో ఎన్ నీతా పరిశీలించారు.కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ 11వ వార్డులో చర్చి వద్ద లేఅవుట్ లేకుండా వారు ఇల్లు కట్టుకొని మురికి నీరు వెళ్లకుండా ఇబ్బంది అవడంతో సమస్యను పరిష్కరించి మురికి నీరు వెళ్ళటానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎన్ నీత మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నరసయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## కాలుష్య రహిత వాహనాల వినియోగం పై అందరూ దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఆగస్టు07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామైక్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏదెల్లి రజిత భర్త: తిరుపతి కు 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్ట్రికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందని అన్నారు.పర్యావరణానికి దోహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని,అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తంలో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధిలో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100 శాతం రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్,స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్,సెర్ప్,స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి

### - అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు.కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు,సీనియర్ నేతన్నలను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్,స్కూల్ పిల్లల బట్టలు,మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్,పిడి హౌసింగ్ రాజేశ్వర్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,నేత కార్మికులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం “చేనేత” కళ...!

రాయికల్ ఆగష్టు 07 (ప్రజా కలం ప్రతినిధి)

భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది “చేనేత” కళ అని రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ



పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మ్యాకల కాంతారావు,గాజంగి అశోక్,బొమ్మ కంటి గోపాల్, సభ్యులు మచ్చ నారాయణ,మామిడాల లక్ష్మీనారాయణ,వాసం స్వామి,దాసరి గంగాధర్,దిలీప్,లక్ష్మీనారాయణ,ప్రభాకర్, గంగన్న,మధు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దేశభక్తి సోదరభావాన్ని పెంచడానికే రాఖీ పండుగ

### - యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్

సుల్తానాబాద్,ఆగస్టు 07:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

విద్యార్థి దశ నుంచే దేశం పట్ల భక్తిని,కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెంచాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రాఖీ పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ తెలిపారు.గత 28 సంవత్సరాలుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.గురువారం పట్టణంలోని స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుమ్మ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రతి సంవత్సరం నిరాటంకంగా కొనసాగుతున్నాయి. రాఖీ కట్టినప్పుడు,నేను నీకు రక్ష,నీవు నాకు రక్ష,మనమిద్దరం దేశానికి,ధర్మానికి రక్ష'



అనే సంభాషణ దేశం పట్ల భక్తిని, కుటుంబ సభ్యుల పట్ల ప్రేమను పెంచుతుంది.దీంతో పాటు విద్య నేర్పుతున్న గురువుల పట్ల గౌరవం కూడా పెరుగుతుంది అని అన్నారు.రాఖీ కట్టడం అనేది కేవలం అన్న,చెల్లెళ్ళ మధ్య మాత్రమే కాదని,ఎవరైనా ఎవరికైనా రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకోవచ్చని చెప్పారు.మీకు ఎలాంటి ఆపద వచ్చినా నేను అండగా ఉంటాను అని భరోసా ఇవ్వడమే ఈ రక్షా బంధన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ వేడుకలకు సహకరిస్తున్న ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు మాటేటి కృష్ణప్రియ,సంజీవ్,పీటీ శివ,బి సత్యనారాయణ,వినయ్,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

### - వ్యవసాయ అధికారి ఏ రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం ఆగస్టు 7 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని డబ్బా గ్రామం లో డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి ఏ రాజ్ కుమార్. తహసీల్దార్. బి ఎస్ ఎస్ ప్రసాద్ సంయుక్తంగా తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా షాప్ లో ఉన్న ఎరువుల వివరాలు బిల్ బుక్స్ రిజిస్టర్ ఈపాస్ మిషన్ లో అమ్మకాలు వెరిఫై చేయడం జరిగింది. ఎరువుల తప్పకుండా ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలి అని సూచించడం జరిగింది. కాలం చెల్లిన ఎరువులు పురుగుమందుల విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు.. రైతులందరికీ యూరియా ప్రస్తుత అవసరమున్న మేరకే విక్రయించాలని అధిక మొత్తం లో కొద్ది మంది రైతులకి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది..మండలం లో ఇప్పటికే 1700 మెట్రిక్ టన్స్ యూరియా రైతులకి అందుబాటులో ఉంచడం జరిగింది. రైతులు కూడా తమకు అవసరం ఉన్నంతవరకే యూరియా కొనుగోలు చేయాలని సీజన్ కు మొత్తం అవసరమైన యూరియాని ఒకేసారి కొనుగోలు చేయకుండా అవసరానికి తగినట్లు తీసుకొని సహకరించాలని కోరడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వార్షికోత్సవాలు..

ఇబ్రహీంపట్నం ఆగస్టు 7( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలోని వేళ్ళకుర్తి గ్రామం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు వేములకుర్తి బండమీది



స్కూల్లో స్కూల్లో జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల సేవాదళ్ సమితి అధ్యక్షులు నాంపల్లి వెంకటాద్రి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర ముత్యం పిహెచ్ సుజాత అంగన్వాడి టీచర్ కుమార్ మాధవి అంగన్వాడి టీచర్ పుప్పాల రమ్య.గర్భవతులు. చిన్న పిల్లలు స్కూల్ టీచర్ వనజ. అంగన్వాడి వాలంటరీ అందరూ పాల్గొన్నారు అది ఇట్టి కార్యక్రమంలో అందరూ పిల్లలకు పౌష్టిక ఆహారం నుంచి అందరూ ఆరోగ్యంగా ఉండాలని వీరు నెలల వచ్చే సరుకులను తీసుకొని వారికి పౌరుషగాహార పిల్లలకు అందజేయాలని వారు ఈ సిగ్నల్ లో ఆరోగరీత్య చూసిన ఇచ్చి వారు వేడి చేసిన వాటర్ పిల్లలకి ఇవ్వాలి మరి ఈ దోమకార్డు వలన జాగ్రత్తగా ఉండాల డెంగు లక్షణాలను పిల్లలకు తల్లిదండ్రులకు చెప్పి వాళ్ళందరినీ ఎడ్యుకేట్ ఏసి అందరికీ సూచనలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ టీ-హబ్, టీ-వర్క్స్ సందర్శనకు కోరుట్ల, మెట్‌పల్లి విద్యార్థులు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 07(ప్రజా కలం)కోరుట్ల,మెట్‌పల్లి పట్టణ డిగ్రీ కాలేజీల విద్యార్థులను స్వంత డబ్బుతో హైదరాబాద్ టీ–హబ్,టీ–వర్క్స్ సందర్శనకు ఈనెల 14న తీసుకువెళ్లినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తెలిపారు. కోరుట్లలో పలు డిగ్రీ కాలేజీలను సందర్శించి విద్యార్థులకు టీ–హబ్,టీ–వర్క్స్ గురించి వివరించారు.స్టార్టప్ రంగంలో ప్రపంచంలోనే తెలంగాణకు




ఓ సుస్థిర స్థానాన్ని సాధించిన టీ–హబ్ ని సందర్శించడం ద్వారా మీకు కొత్త ఆలోచన విధానాలు వస్తాయని పేర్కొన్నారు. గతంలో కూడా నియోజకవర్గ విద్యార్థులు టీ–హబ్,వీ–హబ్ ని సందర్శించిన అనంతరం ఇది ఒక కొత్త ప్రపంచమని చాల అనుభవాలు ఈ సందర్శన అనంతరం వచ్చాయని తెలిపారు.విడతల వారీగా అందరు విద్యార్థులను టీ–హబ్,వీ–హబ్ సందర్శనకు తీసుకెళ్తానని ప్రతి ఒక్కరు ఉన్నత స్థానంలో ఉండటమే ధ్యేయం అని విద్యార్థులకు వివరించారు.రాష్ట్రంలో కేటీఆర్ ఐటీ మంత్రిగా అయిన తరువాత ఎన్నో అవకాశాలు ఉన్నాయని కష్టపడితే ఉద్యోగ, స్వంత వ్యాపార రంగంలో తేలికగా రాణించవచ్చని అన్నారు.విద్యార్థులకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చిన సంప్రదించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఆలయంలో పూజలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 07(ప్రజా కలం)

శ్రావణమాసానికి పురస్కరించుకొని గురువారం మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పోచమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ అధ్యక్షులు మైలారం రాంబాబు సంతోషిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మీ రవి, జ్యోతి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేశ్, పావని, సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోశ్, మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, నవీన్, వాసవి దేవాలయం కార్యదర్శి చిట్టి మిల్లి శ్రీనివాస్, పాముపొట్టి అమర్నాథ్, సంధ్య, జొన్న చరివిత, జొన్న శ్రీనివాస్, స్వరూప, సాయిరాం, సాంస్కృతిక అధ్యక్షుడు చింతలవకుమార్



# అప్ డేట్ కాకపోతే ఇంటికే..

ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే–ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క జూలై నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ 7 నెలల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 81 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే–ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి. టెక్ ఇంజినీర్లకు గడ్డు పరిస్థితి ఎదురవనుంది. అనేక టెక్ కం పెనీలు వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నాయి. టీసీఎస్ మొదలుకొని ఇంటెల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించనున్నట్టు పేర్కొంది. మారుతున్న వ్యాపార అవసరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై పెట్టుబడి, ఖర్చుల్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకుంటున్నట్టు తెలిపాయి. అయితే కొన్ని కంపెనీలు ఈ కోతల సామర్థ్యం, పునర్నిర్మాణంలో భాగంగా చేస్తున్నామని చెబు తున్నాయి. భారతీయ అతిపెద్ద టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. దాని వర్క్‌ఫోర్స్‌ను 2 శాతం మేర తగ్గించనుంది. దీనివల్ల టీసీఎస్‌లో 12వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోను న్నారు. ఏఐ ఆధారిత ఉత్పాదకత లా భాలే లేఆఫ్స్‌కు కారణమని కంపెనీ పేర్కొంది. మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది 15వేల మందిని తొలగించింది. దీంతో పాటు సరైన ప్రదర్శన చేయని మరో 2వేల మందికి కూడా కంపెనీ ఉద్వాసన పలికింది. మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం దాదపుగా 80 బిలియన్ డాలర్లు ఖర్చు పెడుతోంది. దీంతో ఖర్చు ల్ని తగ్గించుకోవడానికి ఉద్యోగుల్ని తీసేస్తున్నట్టు తెలిపింది. ఇంటెల్ ఈ సంవత్సరంలో దాదాపు 24వేల మంది ఉ ద్యోగులకు ఉద్వాసన పలకాలని చూస్తోంది. జర్మనీ, పోలండ్‌కు చెందిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసుకుంటున్నట్టు సమాచారం. చిప్ మేకర్ అయిన ఇంటెల్.. ఎన్విడియా నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది. ఈ ఏడాది ప్రారంభంలోనే మెటా తన వర్క్‌ఫోర్స్ నుంచి 5 శాతం మందిని తొలగించింది. తాజాగా కంపెనీలోని రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో ఉద్యోగుల లేఆఫ్స్‌ను ప్రకటించింది. వీటితో పాటు జపాన్ టెక్ దిగ్గజం పానాసోనిక్ కూడా లేఆఫ్స్ జాబితాలో చేరిందిలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్ లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్‌పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్స్‌మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్‌కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ కాస్ట్‌ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి. బెంచ్‌పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషీన్ లర్నింగ్, డేటా అనలిటిక్స్ వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.. ఖర్చులను తగ్గించుకు నేందుకు దాదాపు 10వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేసు కుంది. మరో వైపు ఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి. మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉ ద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుంది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచిద్దామని అనుకునేవారి సంఖ్య పెరుగుతుంది. ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ అంతా ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది. అందుకే.. కొంత కాలం ఇబ్బందికర పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## ఘనంగా ముందస్తు రాఖీ పండుగ వేడుకలు



రుద్రంగి, ఆగష్టు 07, (ప్రజాకలం ప్రతినిధి) రా జ న్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం ఘనంగా ముందస్తు రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భముగా 9వ తరగతి విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రాఖీలు అందజేసారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ పాల్గొన్నారు.



## మహోన్నత విలువలు గల సంస్కృతిని కాపాడుకోవాలి

### - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



పెద్దపల్లి, ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాఖీ పండుగ సందేశం కేవలం సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని చాటి చెప్పడమే కాదని,నేను నీకు రక్ష–నీవు నాకు రక్ష మనమంతా ఈ దేశానికి,ధర్మానికి రక్ష అనే భరోసాను కల్పించడమేనని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ఉద్ఘాటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు,మహిళలపై జరుగుతున్న దురాగతాలకు సోదరభావం లోపించడమే ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. అత్యంత ప్రాచీనమైన మన సంస్కృతి,సంప్రదాయాల విలువలను విదేశీయులు కూడా అనుసరిస్తున్నారని తెలిపారు. మహోన్నత విలువలు కలిగిన మన సంస్కృతిని మర్చిపోకుండా, భావితరాలకు వీటిని అందించేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అరవింద్,దినేష్,విగ్నేష్ తో పాటు విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటీఐ టెక్నాలజీ సెంటర్‌ను సందర్శించిన ఐపీఎస్ విద్యార్థులు



సుల్తానాబాద్,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వాహనాల తయారీ,వాటి ఉపయోగాలు,విడిభాగాలను అమర్చే విధానాలతో పాటు త్రీడీ పెయింటింగ్ పద్ధతిని ప్రత్యక్షంగా చూశారు. ఈ కార్యక్రమం గురించి స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఇలాంటి సందర్శనల వల్ల విద్యార్థులు భవిష్యత్తులో వివిధ కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చని తెలిపారు. పరిశ్రమల్లో వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని ఆమె అన్నారు. ఇలాంటి సందర్శనల ద్వారా కొన్నిసార్లు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని ఆమె తెలిపారు. ఈ సందర్శన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ,ఐటీఐలో ఇంత గొప్ప టెక్నాలజీ ఉందని ఈ సందర్శన ద్వారానే తెలుసుకున్నామని అన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన స్కూల్ ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి,ఇన్చార్జి ప్రిన్సిపల్స్, ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

### రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదు

### బీసీలను ప్రధానిని చేసింది బీజేపీ నే - బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్

పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేస్తోందని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పెంజార్ల రాకేష్,మండల అధ్యక్షులు వేల్పుల రవేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం పెద్దపల్లిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు ఈ వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ల డిక్లరేషన్‌ను ప్రకటించిందని, అయితే ఆ డిక్లరేషన్ ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చేస్తున్న కుట్రగా ఉందని విమర్శించారు. దీని వల్ల పెద్దపల్లి మున్సిపాలిటీలో మైనారిటీలకు అదనపు కోటా లభించి,బీసీలకు కేవలం 10 శాతం రిజర్వేషన్లు మాత్రమే దక్కుతున్నాయని,ఇది స్థానిక బీసీలకు అన్యాయం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ధర్నాలకు బీసీల మద్దతు లేకపోవడమే అవి విఫలమవడానికి కారణమని వారు పేర్కొన్నారు. బీసీల కోసం ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని వారు కాంగ్రెస్‌కు సవాలు విసిరారు. రాష్ట్ర జనాభాలో సుమారు 80 శాతం బీసీలు ఉన్నప్పటికీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో



ఎంతమంది బీసీలు ఉన్నారో కాంగ్రెస్ స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒక్క బీసీని కూడా ప్రధానిని లేదా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిని చేయలేదని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీకే ఉందని,తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కావేటి రాజగోపాల్,జిల్లా నాయకులు పోల్సాని సంపత్ రావు,ఈర్ల శంకర్,ఉప్పు కిరణ్,గుడ్ల సతీష్,గాదాసీ సతీష్,పోగుల రాజు,కూసనపల్లి మధుకర్,పూదరి హరీష్, షిండే శివ,సాయి వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

ఎండపల్లి, ఆగస్టు 07 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామం లో అంగన్ వాడి కేంద్రాల్లో గురువారం రోజున తల్లిపాల



వారోత్సవాలు నిర్వ హించారు. ఆశా వర్కర్ జాడి లక్ష్మి బిడ్డకు తల్లిపాల విశిష్టత గురించి పాట రూపంలో పాడి బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు పాలిస్తే శరీరంలో మార్పులు వస్తా యనే అపోహలు వీడనాడాలని తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని తల్లిపాల తో పాటు పిల్లలకు ఆరు మాసాలు కాగానే నాణ్యమైన పౌష్టికాహారం రెండు సంవత్సరాలు దాకా అందించాలని జాడి లక్ష్మి సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి మాట్లాడుతూ తల్లి పాలతో పాటు పిల్లలకు నాణ్య మైన పౌష్టిక ఆహారం అందించా లని సూచించారు. అలాగే పిల్లలు బయటి తినుబండారాలకు అల వాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి, ఆశా వర్కర్లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ, అంగన్ వాడి కార్యకర్తలు కందు కాల గౌరీ మణి, ఎండి. జహేదా, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ప్రగతికి విమానాశ్రయం అవశ్యం

### - జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రానికి ఎమ్మెల్యేల వినతి



పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రామగుండంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు,రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ కేంద్రాన్ని కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడుని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినది కావడంతో విమానాశ్రయం అవసరం ఎంతగానో ఉందని ఎమ్మెల్యేలు వివరించారు. సింగరేణి,ఎన్టీపీసీ,ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ వంటి పెద్ద పరిశ్రమలు ఇక్కడ ఉండడంతో,విమానాశ్రయం ఏర్పాటు చేస్తే ఆర్థికంగా మరింత ప్రగతి సాధిస్తుందని వారు పేర్కొన్నారు. విమానాశ్రయానికి సుమారు 500 ఎకరాల భూమి అందుబాటులో ఉందని తెలిపారు. దీనివల్ల పెట్టుబడులు,ఉద్యోగావకాశాలు పెరుగుతాయని,రవాణా సౌకర్యాలు మెరుగుపడి,ఇతర ప్రాంతాలతో అనుసంధానం ఏర్పడుతుందని అన్నారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా పెరుగుతాయని వివరించారు. ఈ అంశంపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యేలు తెలిపారు.

## మొక్కలకు రాఖీ కట్టిన విద్యార్థులు



భీమారం ఆగస్టు 07 ( ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపేట గ్రామం లో ముందస్తుగానే రాఖీ పౌర్ణమి వేడుకలు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తుల సహకారంతో రాఖీ ధరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విలువైనటువంటి ఆక్సిజన్ మరియు ఆహారం అందించే మొక్కలను సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని మొక్కలకు రాఖీలు కట్టడం జరిగిందని నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనందరం కలిసి దేశానికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి,రత్నాకర్,రాజమల్లయ్య, గంగాధర్, కనకయ్య,సునీత,రజిత,పావని రహీం, రమాదేవి,రాజేష్,కిషోర్,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## డిమాండ్ల సాధన కోసం మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

### - ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 1 నుండి సేవలు నిలిపివేస్తాం



పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని సెప్టెంబర్ 1 నుంచి నిలిపివేస్తున్నట్లు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బండారి వసంత,జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ వెల్లడించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం. జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు బండారి వసంత,జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 10 వేలు అమలు చేయాలని,అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్నట్లుగానే నిత్యావసర వస్తువులను ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేస్తున్నారు. గత 36 రోజులుగా సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సెప్టెంబర్ 1 లోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే, పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల్లో మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి,జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి,తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు

రుద్రంగి, ఆగస్టు 07, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అన్ని పాటశాలల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ ఎలికట్టె మహేందర్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంధ్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ.. "నేను నీకు రక్షా నీవు నాకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షా" అంటూ ప్రతి ఒక్కరం దేశాన్ని, ధర్మాన్ని,ప్రకృతి ని,పంచభూతాలను,సమాజాన్ని రక్షించాలని, భారతీయతను కాపాడాలని సంకల్పంతో రాఖీ కట్టుకొని రక్షా బంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ అనేది అన్న చెల్లె లు, అక్క తమ్ముడు కట్టుకునే పండుగ మాత్రమే కాదు ఈ రక్ష బంధన్ కి చాలా ప్రాముఖ్యత ఉందని, రక్షా అనేది ఒక కార్యం మొదలు పెట్టినపుడు వారు విజయం సాధించి రావాలని ఒక సంకల్పంతో కట్టుకునే రక్షా నే ఇది అని, ప్రతి ఒక్కరు కూడా ప్రతి సందర్భంలో కూడా దేశ భక్తిని చాటుకొని దేశానికీ రక్షగా ఉండాలని కోరారు.



## గుల్లకోట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో**



ఎండపల్లి, ఆగస్టు 07 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో సన్నాహక సమావేశ%శీ% నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మద్దుల గోపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్, ఏఎంసి వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా కలం) పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ మెట్ పల్లి మండల, ఇబ్రహీంపట్నం మండలం, మల్లాపూర్ మండలంకు చెందిన నిరుపేదలకు1,334,500 మంజూరు కాగా, 58 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పేదలకు వరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకత్వంతో పాటు ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



రాయికల్ ఆగస్టు 07 (ప్రజా కలం ప్రతినిధి) ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని రాయికల్ మండలం ఒబిక్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్ అన్నారు. గురువారం రోజున గ్రామంలో నిగరాజు, పున్నం లావణ్య ల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సామల్ల వేణు, పోతవేణి రాజేందర్ గౌడ్, ఏలేటి జలంధర్ రెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కోడిపెల్లి స్వామి రెడ్డి, నాయిని దేవయ్య, నిగ భూమేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రెసా జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 07 (ప్రజా కలం) తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.డి వకీల్ జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలో ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈఓ అజారుద్దీన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సీఈవో అజారుద్దీన్, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు మహముద్, లు మాట్లాడుతూ అటెండర్ నుండి తహసిల్దార్ వరకు ప్రతి ఉద్యోగునికి సమానం చూస్తూ అందరికీ అండగా నుంచే నిస్వార్ధమైన నిబద్ద గల సంఘ నాయకుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ వేడుకల్లో నాయబ్ తహాశీల్దార్ ఫారుఖ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసిద్, గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మోయిజ్, అంబేద్కర్ సంఘం ప్రతినిధి మోర్తాడ్ రాజశేఖర్, మహేష్, బ్యాంకర్ శ్రీధర్, యువజన నాయకులు సతీశ్, మనోజ్, ఎలంకి రమేశ్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి**

**- యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఆగస్టు07:(ప్రజాకలం ప్రతినిధి)రాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాకు వెయ్యి మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో వెయ్యి మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పరిశ్రమల శాఖ,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ,వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు.యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు,లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున,వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు.టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు,వాటి రిజిస్ట్రేషన్,ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని,మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ శాఖ పరిధిలోని ఎరువులు,విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు.డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని,దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలని అన్నారు.న్యాక్ ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ,సౌండింగ్,వీడియో ఎడిటింగ్,డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు పాపిరెడ్డికి డాక్టరేట్ ప్రదానం



పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎం.పాపిరెడ్డికి ద్రవిడ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్ విభాగంలో పీహెచ్డీ లభించింది.ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం ఎయిడెడ్ పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న పాపిరెడ్డి,డాక్టర్ బి.సంజీవరావు పర్యవేక్షణలో పాలిమర్లు మరియు కో-పాలిమర్లపై రేడియేషన్ ప్రభావం అనే అంశంపై పరిశోధన చేశారు.ఈ పరిశోధనకు గాను ఈ నెల 5న ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు.ప్రస్తుతం చందపల్లిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో డిప్యుటేషన్పై ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న పాపిరెడ్డి,తన పరిశోధనా పత్రానికి సంబంధించిన ఆరు ఆర్టికల్స్ను అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురించారు.పాపిరెడ్డికి పీహెచ్డీ లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు.ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, చందపల్లి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు,ట్రినిటీ విద్యాసంస్థల అధ్యాపకులు,ప్రిన్సిపాల్స్ ఆయనను అభినందించారు.పాపిరెడ్డి ఎందరో విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని వారు ప్రశంసించారు.

## సేంద్రియ పద్ధతిలో సాగు చేసి నాణ్యమైన దిగుబడి పొందాలి...

**- పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి**




మల్లాపూర్ ఆగస్టు 07 ( ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యం లో పసుపు పంట మెలకువ పై అవగాహన సదస్సు ను గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు రైతులందరూ సేంద్రియ పద్ధతులు సాగు చేసి నాణ్యమైన దిగుబడి పొందాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఎక్కువ పసుపు పంట పండిస్తారని అందులో మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్ పల్లి గ్రామంలో అత్యధికంగా పసుపు పండిస్తారని అందుకే ధాం రాజ్ పల్లి గ్రామని గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్గానిక్ ద్వారా పసుపు పంట సాగు చేసే రైతులకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పసుపును పౌడర్ చేసి రైతులకు విక్రయించే విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న స్థానిక అధికారులను కలిసి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో టూమరిక్ రీసెర్చ్ శాస్త్రవేత్త డి మహేందర్, జిల్లా ఉద్యానవన అధికారి శ్యాం ప్రసాద్, కోరుట్ల ఉద్యానవనాధికారి కే శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని లావణ్య, వైష్ణవి, నాయకులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, నర్సారెడ్డి, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధండ్ల శ్రీను పై దాడి చేసిన వారిన వెంటనే అరెస్ట్ చేయాలి




గొల్లపల్లి ఆగస్టు 07 ప్రజా కలం ప్రతినిధి మండల కేంద్రంలో ఈ నెల 4 వ తేదీన అధికార పార్టీ నాయకులు ఓర్సు విజయ్ ఇడగోటి సురేందర్ వేముల వంశీ ఇడగోటి తిరుపతి అనే వ్యక్తులు దడ్ల శ్రీనివాస్ ఓర్సు రాజు కుమార్ ఓర్సు ఆంజనేయులు పైన భౌతిక దాడి చేసి తీవ్రంగ గాయపరిచారు దండ్ల శ్రీనివాస్ ను జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. బాధితులు దాడి జరిగిన రోజున పోలీస్ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో పలువురు కాలని వాసులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు పోలీస్ ఉన్నతధికారులు వచ్చి అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో కాలని వాసులు ధర్నా విరమించారు..

## మందకృష్ణ మాదిగ ను సన్మానించిన చెట్టు పెల్లి లక్ష్మణ్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్ట్07 (ప్రజా కలం)ఎమ్మార్పీఎస్, వి. హెచ్. పి. ఎస్, అనుబంధ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పద్మశ్రీ అవార్డు తీసుకున్న తర్వాత మొట్ట మొదటి సారిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి వృద్ధుల, వితంతువుల, వికలాంగుల, సన్నాహక సదస్సుకు ముఖ్య అతిధులుగా వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి లక్ష్మణ్ మాదిగ ఆయనను పూల బోకేతో స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లాఅధికార ప్రతినిధి బెజ్జంకిసతీశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ పాఠశాలలో రక్షాబంధన్ ఉత్సవం

జూపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సనాతన హిందూ ధర్మంలో భాగంగా మండలంలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటూ,సోదర భావంతో మెలగాలని ప్రతిన బూనారు.నీకు రక్ష,నువ్వు నాకు రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు.ఒకరినొకరు రక్షించుకుంటూ,దేశ రక్షణలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర ప్రేమకు,రక్షణకు ప్రతీక అని వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతి బసు,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్,కొక్కుల భద్రయ్య,గూడూరి నరేష్,చిప్ప వెంకటేశం,జక్కని ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఘన సన్మానం



కాల్వ శ్రీరాంపూర్,ఆగస్టు 07:(ప్రజాకలం ప్రతినిధి)జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కాల్వశ్రీరాంపూర్లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికలను ఘనంగా సన్మానించారు.చేనేత కార్మికులు గోలి రమణయ్య,గోలి కేశవులు,జక్కుల ఒగన్నాథం,గోలి వెంకట నరసయ్య,చేరాల పెద్ద రాజయ్య,కర్నె శంకర్,సాధుల గట్టయ్య,ఒడ్నాల నర్సయ్యలను ఘనంగా సన్మానించారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడి అందమైన,ఆకర్ష ఆకర్షణీయమైన వస్త్రాలు తయారు చేస్తున్నారని చేనేత వస్త్రాలను ఆదరించాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్,చేరాల శంకర్,ఆడెపు రాజు,ఆడెపు శ్రీనివాస్,గోలి రమణయ్య,గోలి రంగయ్య,గోలి శ్రీనివాస్,ఎనగందుల సంతోష్,నామని వెంకటేష్,బైరి సంపత్,బైక్ శ్రీనివాస్ గజంగి రాజు,పాసికంటి రవి,వొడపల్లి వెంకటేష్,వడ్నాల రాజన్న,రమేష్,గోలి శ్రీకాంత్,పద్మశాలి కులస్తులు,పలువురు పాల్గొన్నారు.

## ఎస్సార్పీఎస్ జిల్లా కార్యదర్శిగా తాండ్ర అనిల్



కాల్వ శ్రీరాంపూర్,ఆగస్టు07:(ప్రజాకలం ప్రతినిధి)ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా తాండ్ర అనిల్ ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కల్లెపల్లి సాగర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కాల్వశ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్,తిరుమల రాజేష్,ఈర్ల నేతాజీ,గజ్జల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎస్సీల రిజర్వేషన్లను పరిరక్షించడంతోపాటుగా దేశంలోని ఎస్సీల హక్కులను కాపాడుటకు తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

పెద్దపల్లి,ఆగస్టు 07:(ప్రజాకలం ప్రతినిధి) అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు.పక్కా సమాచారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది,రెవెన్యూ అధికారుల ను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని,నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



# కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్...!

**- బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ - 42 శాంతం రిజర్వేషన్ నిజంగా బీసీల కోసమా..!**

**- లేక మతపరమైన ఓట్ల కోసమా..! - కులగణన సర్వే అంతా బోగస్..!**

**- ఇప్పటి వరకు ఈ కులం ఎంత మందో చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం..!**



వికారాబాద్ జిల్లా ఆగస్టు 07(ప్రజాకలం ప్రతినిధి )

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేపై బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు నిజంగా బీసీల కోసమా, లేక మతపరమైన ఓట్ల కోసమా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన రిజర్వేషన్‌లో ముస్లిం వర్గానికి 10 శాతం కేటాయించడాన్ని ఉద్దేశిస్తూ, "ఆ 10 శాతం మైనారిటీలకు పోతే, బీసీలకు మిగిలేది ఎంత?" అని నిలదీశారు. గతంలో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 23 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్ అంటూ మరోసారి బీసీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నిజమైన సామాజిక న్యాయం జరగాలంటే నిజమైన కులగణన అవసరమని చెప్పారు. అయితే, కాంగ్రెస్ నిర్వహించిన కులగణన సర్వే పూర్తిస్థాయిలో నిర్వహించలేదని, హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కూడా సర్వే జరగలేదని విమర్శించారు. అంతేకాదు, ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ వ్యక్తిని కూడా ప్రధానమంత్రి గానీ, ముఖ్యమంత్రి గానీ చేయలేదు అని తీవ్రస్థాయిలో ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రధానమంత్రి బీసీ చేశాం.తెలంగాణలో అధికారంలోకి వస్తె ముఖ్యమంత్రినీ బీసీ నీ చేస్తాం కేంద్రం మంత్రివర్గంలో 27 మంది బీసీలను మంత్రులను చేశాం. మీ కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద చిత్తశుద్ధి లేక మీ మంత్రివర్గంలో బీసీలను నియమించుకోలేదు యూపీఏ పదేళ్ల పాలనలో బీసీల కులగణన ఎందుకు జరపలేకపోయిందో కాంగ్రెస్ సమాధానం చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో ముక్కు నేలకూ రాయాలంటేనే కులగణనపై మాట్లాడిన పరిస్థితి వచ్చింది అని ఎద్దేవా చేశారు.

# ఇందిరమ్మ ఇంటికి అడ్డంకిగా విద్యుత్ వైర్లు

**- నిర్మించుకునేందుకు వెనకాడుతున్న బాధిత కుటుంబ సభ్యులు**

**- గతంలో విద్యుత్ ఘాతంతో కుమారుడుని కోల్పోయిన కుటుంబం**

**- విద్యుత్ వైర్లు పక్కకు జరపాలని అధికారులకు వేడుకలు**



తల్లాడ ఆగస్టు 07( ప్రజా కలం న్యూస్):

విద్యుత్ వైర్లు ఇంటిపైన వేలాడుతుండటంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు బాధిత కుటుంబ సభ్యులు వెనకాడుతున్న ఘటన తల్లాడ మండలంలో నెలకొంది. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘసాని శిరీష కు ఇందిరమ్మ ఇల్లు మంజూరయింది. ఈ నేపథ్యంలో తమకున్న సొంత భూమిలో ఇంటిని నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇంటి నిర్మాణంలో భాగంగా పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు నిలబెట్టి బేస్ మట్టం వరకు పూర్తి చేశారు. దీంతో పిల్లర్లకు సంబంధించిన ఇనుప కడ్డీ సువ్వలు పైన విద్యుత్ వైర్లు ఉండటంతో వాటికి అంటుకునే ప్రమాదం నెలకొంది. ఈ నేపథ్యం లో బాధిత కుటుంబ సభ్యులు ఆ ఇంటిని నిర్మించుకునేందుకు వెనకాడుతున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు విద్యుత్ వైర్లను జరపాలని వేడుకుంటున్నారు.

**గతంలో విద్యుత్ ఘాతంతో కుమారున్ని కోల్పోయాం..**

గతంలో మా కుమారుడు విద్యుత్ ఘాతంతోనే మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు సంఘసాని మల్లిక తెలిపారు. వేరే గ్రామంలో విద్యుత్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా తన కుమారుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, ఆ ఇల్లు నిర్మించుకుందామని పనులు చేస్తుంటే విద్యుత్ వైర్లు అడ్డువస్తున్నాయని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు ఉండటం వల్ల ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు.

**విద్యుత్ అధికారులు దృష్టి సారించాలి..**

విద్యుత్ అధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను తమ ఇంటి పైనుండి జరపాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేశామని పేర్కొన్నారు. విద్యుత్ వైర్లు జరిపే స్థోమత తమ వద్ద లేదని, జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యుత్ వైర్లను జరపాలని వారు ముక్తకంఠంతో కోరుకున్నారు.

# ప్లాట్ల పేరుతో పొరపాట్లు

**- పేదల అవసరాలను ఎరగా చూపిస్తూ పాలకులు పాచికలు**

**- గతంలో కూడా కలపను అమ్ముకొని పైసలు దండుకున్న ప్రబుద్ధులు**

**- పల్లె ప్రకృతి వనాన్ని నరికేస్తూ.. పకృతికి విఘాతం**

తల్లాడ ఆగస్ట్ 07, (ప్రజా కలం న్యూస్ ):

పచ్చదనం పరిశుభ్రత. పర్యావరణ పరిరక్షణే.. ప్రజల సంరక్షణ... అన్న నినాదాన్ని మరిచి,గత ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేసి గ్రామాలలో,పట్టణాలలో, పల్లె ప్రకృతి వనం,పట్టణ పకృతి వనాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణ చేసి జీవన ప్రామాణికాన్ని మరింత పెంచే విధంగా తయారు చేస్తే,నేటి పాలకులు అందుకు భిన్నంగా పర్యావరణ పరిరక్షణకు పూర్తిగా విఘాతం కలిగిస్తూ,ప్రజల జీవన విధానానికి తూట్లు పొడుస్తూ పేదల అవసరాలను ఆసరాగా తీసుకుని అమాయక ప్రజలను పురిగొలిపి చెట్లను సమూలంగా నరికేస్తూ ప్రజాజీవనానికి మరింత విఘాతాన్ని కలిగిస్తూ ప్రజల జీవనశైలిని హరించేసే తత్వాన్ని అవలంబిస్తున్నారు. అందుకు నిదర్శనమే తల్లాడ మండలం పినపాక గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని,అమాయక ప్రజలను ప్రలోభాలకు గురి చేసి పల్లె ప్రకృతి వనాన్ని సంపూర్ణంగా ప్రజల చేత సమూలనం చేస్తూ పర్యావరణానికి తూట్లు పొడుస్తున్నారని,గతంలో కూడా చెట్లను నరికించి వచ్చిన కలపను అమ్ముకొని పైసలు దండుకొని,అమాయక ప్రజలకు మాత్రం ఇండ్ల స్థలాల ఇప్పిస్తామని చెప్పి వారిని తప్పుదోవ పట్టించి చెట్లను నరికేందుకు పురిగొల్పుతున్నారని కావున ప్రభుత్వ ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి ప్రజా జీవన శైలిని మరింత పెంపొందించేదిగా ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో పర్యావరణాన్ని మరింత సమతుల్యం చేయాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు, పర్యావరణం అనేది ఒక ప్రజా జీవనానికి మాత్రమే కాకుండా సమస్త ప్రాణకోటికి జీవనాధారమైనది, ముఖ్యంగా మూగజీవులు, తదితర



ప్రాణకోటికి జీవనాధారమైనది కావున ఆదిశగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరుతున్నారు. గతంలో చెట్లను నరికిన విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు దానిపై ఎటువంటి స్పందన అధికారుల నుండి రాలేదని,అంతేకాకుండా పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే క్రమంలో పల్లె ప్రకృతి వనాన్నే తీసివేయవలసిన అవసరం లేదని గ్రామానికి దగ్గరలోనే ఖాళీ స్థలం ఉంది దాన్ని వినియోగించవచ్చు నని, ఒకవేళ ఇంకా పూర్తిస్థాయిలో స్థలాలు ఇవ్వదలిస్తే ప్రభుత్వ సలహాలతో అనుమతులు తీసుకొని సంపూర్ణంగా ఇంటి స్థలాలు కేటాయిస్తే స్వాగతిస్తామని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేగాని ఇండ్ల స్థలాల పేరుతో లక్షల వ్యయంతో కూడిన ప్రభుత్వ వనరులను,ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలను నీరుగార్చి లక్షల వ్యయంతో కూడిన ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,పినపాక మాజీ సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మోడల్ స్కూల్ లో న్యాయ సేవ సంస్థ అవగాహన కార్యక్రమం

**అధికారులకు లేని విలువ ఓ సాధారణమైన వ్యక్తికి ఎందుకిచ్చినట్లు....!!**

**మాకు తెలియకుండానే ఆ వ్యక్తి కూర్చున్నాడు అని సమాధానం చెప్పిన ఉపాధ్యాయులు..!!**




వికారాబాద్ జిల్లా ఆగస్టు 07(ప్రజాకలం ప్రతినిధి):

గురువారం నవాబ్ పేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇన్చార్జి ప్రిన్సిపల్ విజయ్ కుమార్ సమక్షంలో న్యాయ సేవా సంస్థ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కానీ అక్కడ ఓ సంఘటన చోటుచేసుకుంది.వచ్చిన ముఖ్య అతిథుల, ఉపాధ్యాయులతో పాటుగా స్టేజి పైనే దర్జాగా కేవలం పాఠశాలకు,పిల్లలకు ఏలాంటి సంబంధం లేని పాఠశాలలో జేసీబీతో శుభ్రం చేయించిన వ్యక్తి కుర్చీలో కూర్చోవడం చర్చనీయంగా మారింది.కేవలం పాఠశాలలో జెసిబి పెట్టి పిచ్చి మొక్కలు తొలగిస్తే స్టేజి పైనే అధికార కార్యక్రమంలో కుర్చీ వేసి కూర్చో పెడతారా అని ఆయా పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు.జ్ఞానవంతులైన ఉపాధ్యాయులే ఇలా చేయడం పై మండల ప్రజలు మండిపడ్డారు. కనీసం మండల విద్యాధికారికే సమాచారం లేకుండా కార్యక్రమం నిర్వహించారు సరే కేవలం రెండు సార్లు పాఠశాల ఆవరణలో జెసిపి పెట్టి పిచ్చి మొక్కలు తొలగించినంత మాత్రాన ఓ సాధారణ వ్యక్తికి వేదిక మీదనే దర్జాగా కుర్చీలో కూర్చోవడం ఎంతవరకు సమంజసమని చర్చించుకుంటున్నారు. సుమారు పది రోజుల క్రితం పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి కొందరు వ్యక్తులుతో పాటు మీడియా వాళ్ళు వెళ్తే మీకు ఎవరు చెప్పారు మీకు అనుమతి ఉందా అంటూ ప్రశ్నించిన అధ్యాపకులకు నేడు అధికారి కానీ సాధారణ వ్యక్తి వెళ్లి వేదిక మీదనే కూర్చుంటే ఎందుకు ప్రశ్నించలేదని బీజేపీ నాయకులు మండిపడుతున్నారు. అప్పుడు ప్రశ్నించడం తెలిసిన ఉపాధ్యాయులకు నేడు వేదిక మీద కూర్చున్న వ్యక్తిని పక్కన కూర్చోండని చెప్పడానికి రాలేదా అంటూ విమర్శలు చేస్తున్నట్లు తెలుస్తుంది.అసలు వ్యక్తిని ఉపాధ్యాయులు వేదిక మీద కూర్చోబెట్టడంలో ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. మాకు తెలియకుండానే కూర్చున్నారు.

ఇంచార్జ్ ప్రిన్సిపల్ సమక్షంలో ప్రభుత్వ మోడల్ స్కూల్లో న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓ సాధారణ ( అనధికార ) వ్యక్తి పాఠశాలల్లో పిచ్చి మొక్కలు తొలగించారని ఆ వ్యక్తిని స్టేజి మీదే కుర్చీలో ఉపాధ్యాయులతో పాటు కూర్చోవడం పై వివిధ పార్టీల నాయుకులు,మండల ప్రజలు విమర్శలు చేస్తున్నారు.ఇదేంటని ఉపాధ్యాయులను వివరణ కోరితే మాకు తెలియకుండానే స్టేజి మీద ఆ వ్యక్తి కూర్చున్నాడని చెప్పుకోరావడం విడ్డురంగా ఉందని ఏదేవా చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే అంశాలను న్యాయసేవ వారు అవగహన చేస్తే ఈ కార్యక్రమానికి స్థానిక మండల విద్యాధికారి కూడ సమాచారం ఇవ్వకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.దీనిపై స్థాయి అధికారులు చర్యలు చేసుకుంటారా లేదా అనేది కూడా వేచి చూడాలి.

# మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన తల్లాడ మాజీ ఎంపీపీ

**- కార్యక్రమంకు పలువురు మండల నాయకులు, జర్నలిస్టులు హాజరు**

తల్లాడ ఆగస్ట్ 07, (ప్రజా కలం న్యూస్):

తల్లాడ మండలంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు.

నూతనకల్ గ్రామంలో ...నూతనకల్ గ్రామానికి చెందిన కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం ఆయన దశదిన కార్యక్రమం స్థానికంగా వారి గృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.




**బాలపేట గ్రామంలో ...** బాలపేట గ్రామంలో ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు తండ్రి పూర్ణకంటి రాములు ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించారు.గురువారం ఆయన దశదిన కార్యక్రమం బాలపేట గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీర మోహన రెడ్డి,నూతనకల్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస రావు,బాలపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు,ఆ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జి.వి.ఆర్,ఆ పార్టీ సీనియర్ నాయకులు మువ్వ మురళీధర్ రావు,కేతినేని చలపతిరావు,నాయుడు శ్రీనివాసరావు,జర్నలిస్టులు షేక్ రోబో,వెూదుగు జయరాజు,గొడ్ల శ్రీనివాసరావు,అద్దంకి సురేష్,మేడి ఇశ్రాయేలు, మేడి బసవయ్య,అద్దంకి ప్రసాద్,నాయకులు గొడ్ల ప్రభాకర్,ఇస్నపల్లి శ్రీనివాసరావు,మాజీ వార్డ్ మెంబర్ గొడ్ల వెంకటేష్, వీరయ్య తదితరులు ఉన్నారు.

# అంగన్ వాడి విద్యార్థులకు రేగళ్ల శ్రీనివాసరావు కూల్ వాటర్ క్యాన్ అందజేత..



తల్లాడ ఆగస్టు 7 ( ప్రజా కలం న్యూస్):

తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు గురువారం కూల్ వాటర్ క్యాన్ వితరణగా అందించారు. మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన రిపోర్టర్ రేగళ్ల శ్రీనివాసరావు ఈ కూల్ వాటర్ క్యాన్ ను వితరణగా అందించారు.

దీనిని తల్లాడ ఎంపీడీవో సురేష్ బాబు, ఐసిడిఎస్ అధికారుల చేతుల మీదుగా అందించారు. అనంతరం రేగళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నపిల్లలకు చల్లని తాగునీరు అందించేందుకు క్యాన్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భూక్య అంజి, ఇనపనూరి విశ్వేశ్వరరావు, నారపోగు ప్రసాదు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

**గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించి**

# చట్ట బద్ధంగా రక్షణ కల్పించాలి

**- సి.పి.యం.పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**- గ్రామీణ వైద్యులపై రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న టీజీఎంసీ దాడులను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి : గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు.**



పాలేరు ఆగష్టు 07( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం రూరల్ మండలం మారెమ్మగుడి వద్ద ఉన్న దుశ్యంత్ రెడ్డి ఫంక్షన్ హాలు నందు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశము నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా సి.పి.యం. పార్టీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , ఖమ్మం నగర బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు , జిల్లా నాయకులు పగడాల నాగరాజు , స్పర్శ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు %ఽ% తెలంగాణ ఉద్యమనేత కాకి భాస్కర్ , ప్రముఖ సీనియర్ అడ్వకేట్ , తెలంగాణ ఉద్యమనేత మేకల సుగుణారావు , ఐ.యన్.టి.యు.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ యం.డి. వై. పాషా లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యో నారాయణ అంటూ గ్రామీణ వైద్యులు పేదలకు సేవలు అందిస్తూ వారి మనలను పొందుతూ వస్తుంటే గ్రామీణ వైద్యులపై టి.జి.యం.సి దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఎవరో ఒకరు ఇద్దరు చేసిన తప్పులకు గ్రామీణ వైద్యులు అందరూ ఆ నిందను మోస్తున్నారని దీనిపై దృష్టి చారించి సమగ్ర విచారణ జరిపించి అసలైన నికాసైనా గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు . నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ చేస్తున్న దాడులను ఖండించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు , కార్యనిర్వహణ సభ్యుడు అనంతారపు వెంకటాచారి లు పిలుపునిచ్చారు . వైద్యాన్ని ప్రజల దగ్గరకు తీసుకువెళ్లి , ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు, సూచనలు చేసి ఫస్ట్ ఎయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి వెన్నుదన్నుగా , అండగా ఉంటున్న గ్రామీణ వైద్యులు నేడు సమాజానికి ఎంతో అవసరం అన్నారు . అందుకే దేశంలో అన్ని ఉద్యమాలు వచ్చాయి కానీ వైద్య ఉద్యమం రాకపోవడానికి కారణం గ్రామీణ వైద్యులే . ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన గ్రామీణ వైద్యులకు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహనను తెలియజేశారు . గ్రామీణ వైద్యులకు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన జీవో 429 , 428 , 1273 లను పునరుద్ధరించాలని , గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణను ఇప్పించి చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . అదేవిధంగా గ్రామీణ వైద్యులపై టిజిఎంసి దాడులను ఖండిస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు . ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ మణికుమార్ , ఎన్ సుదర్శన్ , జి వెంకటరామయ్య , కార్యదర్శి ఇంటూరి నాగరాజు , ప్రచార కార్యదర్శి బి కృష్ణమూర్తి , సహాయ కార్యదర్శులు చంద్రారెడ్డి , టి రాము , కె. రాములు , యల్. శ్రీనివాసరావు , జి. వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాసరావు , షేక్ హుస్సేన్ మియా , రాయల శ్రీనివాసరావు , ఎండి మహమ్మద్ , సత్యం తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



గొల్లపల్లి ఆగస్టు 07 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల సంఘం సమావేశ అనంతరం పద్మశాలి ల ఆరాధ్య దైవం మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాల వేసి మగ్గం నేశారు.మానవాళికి మన రక్షణకు బట్టలు నేసిన చేనేత రంగం ఆర్థిక సంక్షోభం లో ఉందని చేనేత కార్మికుల ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు సంఘ ఐక్యతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, అలిశెట్టి రవీందర్, కొక్కుల భూమయ్య, ఓడ్నాల ఆంజనేయులు, చౌటపల్లి తిరుపతి,అందే లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఎనగందుల శంకర్, జలంధర్ కొప్పు సత్తయ్య,కొప్పు గంగాధర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగుండాలి

కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు07:(ప్రజాకలం ప్రతినిధి) ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఎఎస్సై నీలిమ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో గురువారం విద్యార్థులకు



ప్రజాస్వామ్య విలువలపై అవగాహన,ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతోంది అనే అంశాలపై మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎస్ఐ నీలిమ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై విద్యాసంస్థలు పూర్తి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ ద్వారా విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నందుకు వేదవ్యాసయాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరుస్తూ సహకార భావన పెంపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ గుర్రం దివాకర్తో పాటు కోట సదయ్య,ఎన్. శ్రీకాంత్ జె.సౌమ్య,కె.అర్చనలు,శ్వేత డి.స్వాతి,ఎం.శ్రీలేఖ,బి శ్రావణి,టీ కావ్య,పి కావ్య,బి రమ్యశ్రీ,కే అరుణ,పి మానస,కే అశోక్,బి క్రాంతి,టి స్వరూప,బి రాజేశ్వరి,వై హరీష్,విద్యార్థిని,విద్యార్థులు,పలువురు పాల్గొన్నారు.

## దేవిలాల్ తండాలో ఘనంగా తిజ్ పండుగ వేడుకలు



ఆగస్టు 07, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) పర్వతగిరి మండలంలోని దేవీలాల్ తండాలో తీజ్ పండగ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సంత్ సేవాలాల్ మహారాజ్, మేరామా భవానిలకు ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. తిజ్ బుట్టలు కిందకు పెట్టి కొబ్బరికాయ కొట్టి, సంత్ సేవాలాల్ మహారాజ్ కి భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని తీజ్ ఉత్సవాన్ని తొమ్మిది రోజులు నిష్టగా జరిపి, తొమ్మిదవ రోజు రాత్రి తీజ్ బుట్టలను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ గుగులోతు వీరన్న, గుగులోతు బాలు, గుగులోతు యాకుబ్, చందు, సుధాకర్, బాలాజీ, మదన్, బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### - ఇరిగేషన్ ఉద్యోగి అక్కడిక్కడే మృతి

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పాలేరు ఆగస్టు 07( ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని పాలేరు రిజర్వాయర్ ఎన్ఎస్పీ కెనాల బ్రిడ్జిపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉద్యోగం చేసుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పాలేరు జలాశయం ఆవుట్ పాల్ బ్రిడ్జి మీద జరిగింది. కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం చెన్నూరుగూడెం గ్రామానికి చెందిన బండ్ల అనిల్ నాయుడు ఇరిగేషన్ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నాడు. గురువారం రోజంతా ఎన్ఎస్పీ కెనాల్ పై విధులు నిర్వహించిన అనిల్ నాయుడు సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలోని పాలేరు జలాశయం అవుట్ ఫాల్ గేట్ల వద్ద వెనుక నుంచి వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. దీంతో అనిల్ నాయుడు తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తండ్రి హుస్సేన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని శవపరీక్షా కేంద్రానికి తరలించారు.



## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్ర అవార్డు అందుకున్న : అవ్వారి రవీంద్ర




**హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి) :**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత రాష్ట్రస్థాయి అవార్డును కొండాపురం గ్రామానికి చెందిన సీనియర్ చేనేత కార్మికుడు అవ్వారి రవీందర్ గురువారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ రాట్నాన్ని ఆయుధంగా చేసుకుని మన దేశానికి స్వాతంత్రాన్ని సాధించి పెట్టారని ఈ సంగ్రామంలో భారత జాతి గౌరవ చిహ్నంగా ఖ్యాతి గడించిందన్నారు. ఇలాంటి గొప్ప చరిత్ర ఉన్న చేనేతను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద థిఫ్ట్ ఫండ్, నేతన్న భీమా, నేతన్న భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ, పవర్లూమ్ పరిశ్రమకు 5 %ప్తజూ% నుండి 25 %ప్తజూ% పెంచడం వంటి పథకాలు అమలు చేస్తూ చేనేత పరిశ్రమను, ఆదుకుంటున్నందుకు పద్మశాలి సమాజం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు చేనేత వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ ఇండస్ట్రీస్ కామర్స్ శైలజ రామయ్య కు పద్మశాలి సమాజం తరపున తెలిపారు

## డొంకేశ్వర్ లో కలెక్టర్ ఆకస్మిత తనిఖీ



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 07: డొంకేశ్వర్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలుప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణులకు స్థానికంగానే ప్రసవాలు కూడా చేయాలని అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించారు. ముందుగా పీహెచ్సీని తనిఖీ చేసిన కలెక్టర్.. ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పీహెచ్సీతో పాటు దీని పరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలు, ఏఎన్సీ చెకప్ల గ్రామాల్లో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్నర్స్ ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతినెలా కనీసం రెండు కాన్పులు స్థానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణులకు స్థానిక పీహెచ్సీలో డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏఎన్ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్కు సూచించారు. పీహెచ్సీ పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**మధ్యాహ్న భోజనం తనిఖీ..**

కలెక్టర్ జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎందుకు పర్యవేక్షణ చేయడం లేదని ఎంఈవో రామకృష్ణపై ఫోన్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

మన ఊరు%-%మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకా ఏమైనా సదుపాయాలు అవసరం ఉంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల సేల్ పాయింట్ను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష జరిపారు.

**ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శన**

చిన్నయానాం శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి పర్యాటకులు ఈ ప్రదేశానికి వస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ డీఈ రవికి సూచించారు. పరీవాహక ప్రాంతాల ప్రజలను కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. బ్యాక్ వాటర్ ఏరియాను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకుని, అందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

SILK MARK

జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన-2025

చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం

తేది 07-8-2025 నుండి
తేది 17-8-2025 వరకు

ఉ॥ 10 గం॥ ల నుండి రా॥ 10 గం॥ ల వరకు

ప్రవేశం ఉచితం

వేదిక : పీపుల్స్ ప్లాజా,
పి.వి. మార్గ్ (నెక్లెస్ రోడ్), హైదరాబాద్

అందరూ ఆహ్వానితులే

పోచంపల్లి (టై అండ్ డై), గద్వాల్, నారాయణపేట,
సిద్దిపేట గొల్లభామ, పట్టు మరియు కాటన్ చీరెలు,
డ్రెస్ మెటీరియల్స్, లుంగీలు, టవల్స్ బెడ్ షీట్స్, కార్పెట్స్
మొదలగునవి అమ్మబడును.

చేనేతకు ప్రోత్సాహం - నేతన్నల్లో ఉత్సాహం

సౌజన్యం:
చేనేత అభివృద్ధి కమీషనర్, జౌళి మంత్రిత్వశాఖ,
భారత ప్రభుత్వము, న్యూఢిల్లీ.

## అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావుకు నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు..



తల్లాడ ఆగస్టు 7 (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా మురళి, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలక్షన్ గురించి అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 07:

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో కృష్ణవేణి హైస్కూల్లో విద్యార్థుల డెమొక్రటిక్ లీడర్షిప్ అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల ఎన్నికలపై




అవగాహన కార్యక్రమాన్ని కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ పిల్ల మారి శ్రీను నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల ప్రాముఖ్యత, ఓటింగ్ విధానం, ప్రజాస్వామ్యంలో పాల్గొనాల్సిన బాధ్యతలపై వివరించారు, విద్యార్థులు ప్రతినిధులను ఈ విధంగా ఎన్నుకోవాలో,నామినేషన్ల దాఖలుపు నుండి ఓటింగ్ కౌంటింగ్,వరకు జరిగే ప్రక్రియను ప్రిన్సిపాల్ ప్రాక్టికల్ గా చూపించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు,ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వం లక్షణాలు ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించామని అన్నారు.

## ఆర్మూర్ సబ్ కలెక్టర్ ని కలిసిన హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు షేక్ అనీఫ్

### వీడీసీ పెత్తనం కుల బహిష్కరణలపై ఆర్మూర్ సబ్ కలెక్టర్కు వివరణ ఇచ్చారు

**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 07:**

ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెరుగుతున్న వీడీసీ గ్రామ అభివృద్ధి కమిటీలుపెత్తానాలు సామాజిక మరియు కుల బహిష్కరణ ఘటనలపై జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా నేషనల్



హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు షేక్ అనీఫ్ ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశం లో షేక్ అనీఫ్ మాట్లాడుతూ ఆర్మూర్ డివిజన్ లో చోటు చేసుకుంటున్న సామాజిక అన్యాయాలను పేద బడుగు ప్రజలపై జరుగుతున్న దౌర్జన్యాలను సమగ్రంగా వివరించారు వీడీసీ సభ్యుల ఆణచివేత ధోరణుల వల్ల గ్రామీణ ప్రజలు మానసికంగా భౌతికంగా వేధింపులకు గురవుతున్నారని కొన్ని గ్రామాల్లో కుల బహిష్కరణలు జరుగుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించిన సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ప్రతి ఒక్క ఫిర్యాదును గంభీరంగా తీసుకొని తగిన విచారణ చేపడతాం న్యాయం జరిగేలా చూడటం మన బాధ్యతా అని వీడీసీలకు కఠినమైన హెచ్చరికలు జారిచేస్తాం అని స్పష్టం చేశారు. ఈ భేటీవలన గ్రామీణ ప్రజల హక్కుల పరిరక్షణకు ఇది ఒక కీలకమైన అడుగుగా భావిస్తున్నానని తెలిపారు.

## బిసి రిజర్వేషన్లు: కాంగ్రెస్, బిజెపి వైఖరిని ఆప్ విమర్శించింది

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఆగస్టు 07:

బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపి వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ అవేజ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని ఆయన విమర్శించారు. బిసి ప్రకటన విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటోలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన ఆరోపించారు. ప్రజలు ఈ వైఖరిని తిరస్కరిస్తారని సయ్యద్ అవేజ్ అన్నారు.



# జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి...

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ పార్టీలో కాక రేపుతోంది. గ్రేటర్‌లో రెండో బైపోల్‌లో గెలిచి సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్‌కు ఆశావహుల వడపోత కష్టంగా మారుతోందట. ఒక్క బైపోల్ టికెట్ కోసం ఏకంగా పది మంది నేతలు పోటీ పడుతుండటంతో పాటు.. అందులో రెండు మూడు వర్గాలుగా విడిపోయారట టికెట్ యాస్పిరెంట్స్ సీఎం రేవంత్ వర్గంగా ఇద్దరు నేతలు రంగంలోకి దిగుతుండగా.. అధిష్టానం మనుషులుగా మరికొందరు, పలువురు సీనియర్ మంత్రుల సన్నిహితులుగా ఇంకొందరు టికెట్ ఫైట్‌లో జోరు పెంచారట. ఈ నేపథ్యంలో టికెట్ దక్కేదెవరికి? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ రేసుగుర్రం ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటికే హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మరో ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌లకు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. మంత్రులకు మరింత సహకారం అందించేందుకు ఒక్కొక్క మంత్రికి ముగ్గురు చొప్పున కార్పొరేషన్ ఛైర్మన్లకు బాధ్యతలు ఇచ్చింది. ఇంత సీరియస్‌గా ఫోకస్ పెట్టిన అధికార పార్టీ నుంచి టికెట్ దక్కించుకోవడానికి అనేక మంది నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లోకల్ లీడర్‌కే టికెట్ ఇస్తామన్న మంత్రి పొన్నం కామెంట్స్‌తో రచ్చ స్టార్ట్ అయింది. టికెట్ ఆశిస్తున్న ఫిరోజ్‌ఖాన్ మంత్రి పొన్నం కామెంట్స్‌ను తప్పుపట్టారు. ఏకంగా వయనాడ్, రాయ్‌బరేలీలో రాహుల్, ప్రియాంక లోకలా అంటూ ఫిరోజ్‌ఖాన్ ప్రశ్నించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే పొన్నం లోకల్ కామెంట్ కారణంగానే మరో ఇద్దరు మంత్రులకు బైపోల్ బాధ్యతలు అప్పగించినట్లు కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తోంది. జూబ్లీహిల్స్ బరిలో నిలిచేందుకు చాలామంది నేతలు పోటీ పడుతున్నా చివరికి నలుగురి నేతల మీదనే ప్రధానంగా ఫోకస్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్, నవీన్ యాదవ్‌తో పాటు సీఎంకు అత్యంత సన్నిహితులైన ఫఈమ్ ఖురేషీ, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఎంఐఎం మద్దతు కాంగ్రెస్‌కు కీలకంగా మారింది. దీంతో పతంగి పార్టీ పెద్దలకు నచ్చిన నేతకే హస్తం పార్టీ టికెట్ దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అయితే ఎంఐఎం సపోర్ట్ చేయకపోవచ్చన్న చర్చ నడుస్తోంది. ఒకవేళ కాదు కూడదని కాంగ్రెస్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపితే.. ఎంఐఎం పోటీకి నిలిచే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. మైనార్టీని కాకుండా ఎవరిని బరిలో దింపినా తమకు అభ్యంతరం లేదని ఎంఐఎం చెప్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మైనార్టీని బరిలో దింపితే అతను గెలిస్తే ఏకంగా మంత్రి అయ్యే ఛాన్స్ ఉండటంతో ఎంఐఎం కీ రోల్ ప్లే చేస్తోందనే టాక్ నడుస్తోంది. దీంతో అజారుద్దీన్ విషయంలో కాంగ్రెస్ ఆలోచనలో పడిందంటున్నారు. ఇక మరో మైనారిటీ నేత సీఎం రేవంత్‌కు సన్నిహితుడైన ఫయిమ్ ఖురేషీకి అయితే ఎంఐఎం సపోర్ట్ చేసేందుకు రెడీగా ఉందంటున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫయిమ్ ఖురేషీపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో..ఫయిమ్‌కు సీఎం మద్దతు ఉన్నప్పటికీ సీనియర్లు విముఖత చూపుతున్నారట. ఇక జూబ్లీహిల్స్ టికెట్ రేసులో సీఎంకు అత్యంత సన్నిహితుడైన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రోహిన్ రెడ్డి కూడా ఎన్నికల బరిలో నిలవాలని ఉవ్విళ్లూరుతున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉండటంతో టికెట్ దక్కించుకోవాలని గట్టి కసరత్తు చేస్తున్నారు. ఇక లోకల్ చంటిగా పేరొందిన నవీన్ యాదవ్ ఉప ఎన్నికల సీటు విషయంలో గంపెడాశలు పెట్టుకున్నారు. జూబ్లీహిల్స్‌లో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం కూడా కలిసొస్తుందని ఆశిస్తున్నారు. పార్టీ కూడా లోకల్ లీడర్లకే టికెట్ ఇవ్వాలని భావిస్తోందట. అందుకు అనుగుణంగా ఎన్నికల ఇంచార్జ్‌గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో మైనార్టీ నేతలను మినహాయిస్తే.. రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్ హైదరాబాద్ లోకల్ లీడర్లు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది.

# ఆపరేషన్ లోటస్ స్టార్ట్..

మహబూబ్ నగర్ : పాలమూరు పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. జనరల్ ఎలక్షన్స్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పొలిటికల్‌గా పట్టు సాధించేందుకు కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఇప్పటికే బీఆర్‌ఎస్‌లో రెండు వికెట్లు పడగా మరికొంత మంది లైన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అంతగా కలిసి రాకపోయినా..పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫర్ఫామెన్స్ చూపించింది. మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ విజయం సాధించగా..నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ కూడా గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. ఇలా ఉమ్మడి పాలమూరులో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉండటంతో అక్కడి నుంచే ఆపరేషన్ లోటస్‌ను స్టార్ట్ చేసిందట బీజేపీ. అయితే బీఆర్‌ఎస్‌లో ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునే స్కెచ్ వేస్తున్నారు కమలం లీడర్లు. బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరుకు సంబంధించి ఆపరేషన్ ఆకర్ష్ బాధ్యతను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు అప్పగించారట. పాలమూరులో సీనియర్ నేత కావడం..పార్టీలకు అతీతంగా మంచి సత్సంబంధాలు ఉండటంతో చేరికలపై డీకే అరుణ ఫోకస్ పెట్టారట. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పై మొదట ఫోకస్ పెట్టారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశారు. కమలం పార్టీ నేతలతో జరిపిన చర్చలు సక్సెస్ కావడంతో బీజేపీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి మంచి రోజు కావడంతో కాషాయ కండువా కప్పుకోవాలని గువ్వల డిసైడ్ అయ్యారు. ఇక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీజేపీ గూటికి చేరుతున్నారు.

ఈ ఇద్దరు నేతల చేరికతో పాలమూరులో ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది కమలం పార్టీ. వీరితో పాటు మరికొంత మంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో బీజేపీ నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే జైపాల్ యాదవ్, మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌పై కూడా బీజేపీ ఫోకస్ పెట్టిందట. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ సెగ్మెంట్ కొడంగల్ ఇదే పార్లమెంట్ పరిధిలో ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో డీకే అరుణ బీజేపీ ఎంపీగా గెలిచారు. అయితే మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోనూ..కొందరు బీఆర్‌ఎస్ నేతలతో కమలనాథులు సంప్రదింపులు స్టార్ట్ చేశారు.

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మొదటగా తమవైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారట. ఆ తర్వాత మిగతా నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టేలా ప్రణాళికలు రచిస్తోందట కమలం పార్టీ. దక్షిణ తెలంగాణలో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉన్న పాలమూరులో పట్టు సాధించేందుకు బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే ప్లాన్‌లో ఉందట కాషాయ దళం. నడిగడ్డ సెంట్రిక్‌గా కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# చెట్లకు ప్రాణం పోసి..

కరీంనగర్:మన ఊళ్ళల్లో ఎన్నో చెట్లను మనం పుట్టినప్పటి నుండి చూస్తుంటాం. వాటి నీడ కింద ఆడుకుని ఉంటాం. వాటి చుట్టూ ఎన్నో మధురస్మృతులు కూడా ఉంటాయి. అలాంటి చెట్లను నరికేస్తున్నారంటే మనకూ బాధ అవుతూ ఉంటుంది. అలాంటి సంఘటనను సత్తయ్య చూడలేకపోయారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని రైతుల పొలాల్లో, తోటల్లోని సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయసున్న రావి తదితర 15 చెట్లను నరికేయబోతున్నారని ఆయనకు తెలిసింది. ఆ చెట్లను రక్షించుకోవాలనుకున్నారు, ఆయిల్ పామ్ చెట్లను సాగు చేయడం అంత ఆషామాషీ కాదు.ఎన్నోసవాళ్లు ఎదురవుతూ ఉంటాయి. వాటిని అధిగమించడానికి రైతులు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురానికి చెందిన రైతు పాషా ప్రస్తుతం అలాంటి పనే చేస్తున్నారు. ఆయన ఆయిల్‌పామ్ తోటలో చెట్లకు గానోడెర్మా తెగులు సోకింది. దీంతో వేరు, కాండం దెబ్బతింటోంది. దీంతో చెట్లను కాపాడడానికి ఆయన సెలైన్ ను ఉపయోగిస్తూ ఉన్నారు. ఆయిల్‌పామ్ చెట్టుకు రంధ్రం చేసి 200 ఎంఎల్ నీటిలో హెక్సాకో నజోల్‌ను 20 ఎంఎల్ కలిపి సెలైన్ ద్వారా కాండానికి అందిస్తు న్నారు. ఈ చికిత్సతో మొక్క చనిపోకుండా సాధారణ స్థితికి తీసుకురావచ్చట హైదరాబాద్‌లోని వటా ఫౌండేషన్ రహదారులు, భవనాల నిర్మాణాల్లో భాగంగా తొలగించే వృక్షాలను ఇతర ఖాళీ స్థలాల్లో నాటి బతికిస్తున్న విషయం తెలుసుకుని వారిని సంప్రదించారు.

# కశ్మీర్‌లో ఎయిర్ ఫీల్డ్

శ్రీనగర్ : మనకు పక్కలె బల్లెంలా మారిన పాకిస్తాన్, చైనా తరచూ కవ్వింపు చర్యలతో భారత్‌ను ఇబ్బంది పెడుతున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుండగా, చైనా ఆక్రమణకు తెగబడుతోంది. తరచూ చైనా మ్యాప్‌ను మారుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని భారత్‌భూభాగాన్ని తన భూభాగంగా చూపుతోంది. ఇదే సమయంలో లద్దాఖ్, గాల్వన్ తదితర ప్రాంతాల్లో సైనిక శిబిరాలు ఏర్పాటు చేసి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ తరుణంలో చైనాకు చెక్ పెట్టేందుకు భారత సైన్యం కీలక నిర్మాణం చేపట్టింది. అక్టోబర్ నాటికి పూర్తయ్యే ఈ నిర్మాణంతో చైనాపై మన కంట్రోల్ ఉండే అవకాశం ఉంది. లద్దాఖ్‌లోని న్యూమా వద్ద, చైనాతో సరిహద్దు రేఖ(ఎల్ఏసీ)కి కేవలం 35 కిలోమీటర్ల దూరంలో, 13,470 అడుగుల ఎత్తులో నిర్మితమవుతున్న ముద్ ఎయిర్‌ఫీల్డ్ భారత రక్షణ వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. అక్టోబర్ 2025 నాటికి పూర్తయ్యే ఈ ఎయిర్‌ఫీల్డ్, ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్ (ఏఎల్‌జీ)గా గుర్తింపు పొందనుంది. 2.7 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో నిర్మితమవుతున్న ఈ ఎయిర్‌ఫీల్డ్, భారత ఫైటర్ జెట్లు, హెవీ లిఫ్ట్ ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, హెలికాప్టర్లను నిర్వహించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ వ్యూహాత్మక స్థానం ఉన్నత సాంకేతికత భారత్ సరిహద్దు రక్షణను గణనీయంగా బలోపేతం చేస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని డేమ్‌చోక్, డెప్సాంగ్, గాల్వ వంటి వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాలను రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. 2020లో గాల్వాన్ లోయలో చైనాతో జరిగిన ఘర్షణ తర్వాత, ఈ ప్రాంతంలో సైనిక సన్నద్ధతను పెంచేందుకు భారత్ వేగవంతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిని చేపట్టింది. డేమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన ఒప్పందాలు ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించాయి. అయినప్పటికీ, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ సామీప్యత ఈ ప్రాంతాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సైనిక స్పందనను సాధ్యం చేస్తుంది. ఈ ఎయిర్‌ఫీల్డ్ ద్వారా సైనిక సామగ్రి, సిబ్బంది, లాజిస్టిక్ సపోర్ట్‌ను త్వరితగతిన సరఫరా చేయవచ్చు. ఇది చైనా దురాక్రమణలను అడ్డుకోవడంలో కీలకంగా మారుతుంది. 2020 గాల్వన్ ఘర్షణ తర్వాత, భారత్ లద్దాఖ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో రోడ్లు, సొరంగాలు, వంతెనలు, ఎయిర్‌ఫీల్డ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది.



న్యూమా ఎయిర్‌ఫీల్డ్ ఈ వ్యూహాత్మక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన భాగం. 2021లో రూ. 214 కోట్ల బడ్జెట్‌తో ఆమోదించబడిన ఈ ప్రాజెక్ట్, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్ స్థాయిలు, సవాళ్లతో కూడిన భూభాగంలో నిర్మితమవుతోంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, కల్నల్ పొనుంగ్ డోమింగ్ నేతృత్వంలో ఈ ప్రాజెక్ట్ 90?95% పూర్తయింది, ఇది భారత్ యొక్క సరిహద్దు రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఎయిర్ ఫీల్డ్ సైనిక అవసరాలతోపాటు పౌర వినియోగానికి కూడా ఉపయోగపడనుంది. లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమాజాలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి ప్రయోజనాలను ఈ ఎయిర్‌ఫీల్డ్ అందిస్తుంది.న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్ సరిహద్దు రక్షణ వ్యూహంలో ఒక ముఖ్యమైన అడుగు. చైనా గత కొన్ని సంవత్సరాలుగా ఎల్ఏసీ వెంట తన వైమానిక స్థావరాలను ఆధునీకరిస్తూ, జే-20 స్టెల్త్ ఫైటర్లు, డ్రోన్‌లు, ఇతర అధునాతన విమానాలను మోహరిస్తోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు, న్యూమా ఎయిర్‌ఫీల్డ్ భారత్‌కు వేగవంతమైన సైనిక స్పందన సామర్థ్యాన్ని అందిస్తుంది. అదే సమయంలో, ఈ ఎయిర్‌ఫీల్డ్ లద్దాఖ్‌లోని రిమోట్ ప్రాంతాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్ట్ భారత్ యొక్క 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, రక్షణ, అభివృద్ధి రెండింటినీ సమతుల్యం చేస్తుంది.

# షాద్ నగర్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్ సార్**

**తెలంగాణ తలెత్తి నిలవాలంటే జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలి**

**మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**

షాద్ నగర్ : తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు,స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ సార్ అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మన్నె కవిత నారాయణ, పార్టీ అధ్యక్షులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, రాఘవేందర్ రెడ్డి, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు

**బిల్లుకు అదనంగా ఎటువంటి ఛార్జీలు ఉండవు**

**వినియోగం, బిల్లు నియంత్రణ వినియోగదారుల చేతుల్లోనే**

**డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యానారాయణ రెడ్డి**

బద్వేలు : విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని డిసిసిబి ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

**ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు**

స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

**మరింత పారదర్శకత పెరుగుతుంది...**పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24లే7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు.

**టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్ లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చని సూర్య నారాయణ రెడ్డి తెలిపారు.

# మెడికల్ కాలేజీ సీట్లు.. 2028 నుంచి స్థానికత

న్యూఢిల్లీ : ఎంబీబీఎస్‌లో స్థానిక కోటా కింద సీట్లు పొందాలంటే, విద్యార్థులు నీట్ పరీక్షకు ముందు వరుసగా 4 సంవత్సరాలు రాష్ట్రంలో చదివి ఉండాలన్న నిబంధనను సవాలు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. 2028 నుంచి వరుసగా నాలుగేళ్ల స్థానికత నిబంధనను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్‌చంద్రన్ ఆధ్వర్యంలోని ధర్మాసనం మంగళవారం వాదనలు విన్న అనంతరం విచారణను ముగించినట్లు తెలిపింది. ఇంకా ఏమైనా విషయాలు ఉంటే శుక్రవారంలోపు లిఖితపూర్వకంగా సమర్పించాలంటూ సుప్రీం ధర్మాసనం సూచించింది."స్థానికత సమస్యకు పరిష్కార మార్గాలు చూపండి, లేకపోతే పిటిషన్ ఖారిజు చేస్తాం" అని సీజేఐ జస్టిస్ గవాయ్ జూలై 23న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ "మా వాదనలు వినిపించాలన్నదే ఉద్దేశం, పరిష్కార మార్గాలు కాదు" అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, "తెలంగాణ శాశ్వత నివాసులైన విద్యార్థులు ఇంటర్మీడియట్ 2 ఏళ్లు తెలంగాణలో చదవకపోయినా, వారికి ఎంబీబీఎస్ సీట్లు ఇవ్వాలి" అని మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబోతున్నట్లు సీజేఐ సూచించారు. ఆ ఉత్తర్వులు ఇవ్వడానికి ముందు తమ వాదనలు వినాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోరడంతో సీజేఐ అంగీకరించారు.

నిబంధనలపై తెలంగాణ వాదనలు..అనంతరం సీనియర్ లాయర్ అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ.. "ప్రతి ఎంబీబీఎస్ సీటుకూ రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి వరకూ ఖర్చు పెడుతోంది. ఆ సీట్లు రాష్ట్రానికి చెందిన స్థానిక పేద, మధ్య తరగతి విద్యార్థులకే అవకాశం అందించాలన్న ఉద్దేశంతో ఈ నిబంధన తీసుకొచ్చాం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371-డి ప్రకారం ఉంది. కర్ణాటక, అస్సాం, హరియాణాల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి" అని వివరించారు. రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... అంతర్రాష్ట్ర బదిలీలు ఉన్న ఉద్యోగుల పిల్లలకు (అఖిల భారత సర్వీసులు, జడ్జిలు, సైనికులు, పారామిలిటరీ దళాలు మొదలైనవారు) ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇస్తామన్న హామీ పత్రాన్ని కోర్టులో సమర్పించారు. జస్టిస్ గవాయ్ వారి వాదనలపై స్పందిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. "రాష్ట్రంలో పుట్టిన విద్యార్థి, పదో తరగతి వరకు ఇక్కడే చదివాడు. తల్లిదండ్రులూ ఇక్కడే నివసిస్తున్నారు. కానీ ఇంటర్ వేరే రాష్ట్రంలో చదివాడని ఎంబీబీఎస్ సీటును నిరాకరించడం కరెక్టేనా?. "జేఈఈ/నీట్ శిక్షణ కోసం దేశం నలుమూలల విద్యార్థులు కోటా (రాజస్థాన్) వెళ్తున్నారు. వాళ్ల పరిస్థితి ఏంటి?". తెలంగాణ నుంచి ఐఏఎస్ అధికారి ఢిల్లీకొస్తే, ఆయన కుమారుడు అక్కడ చదివితే తెలంగాణలో సీటుకు అర్హత కోల్పోతాడా?"ఈ నిబంధన అకస్మాత్తుగా తీసుకరావడం వల్ల, విద్యార్థులు ఆ రెండో రాష్ట్రంలో కూడా స్థానికత పొందలేడు. కనుక ప్రభుత్వ నిబంధనలను అంగీకరించలేం. 'తెలంగాణ ప్రభుత్వం ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో ఈ స్థానికత నిబంధనను అమలు చేయాలనుకుంటే, 2028 నుంచి మొదలుపెట్టాలి. ఇది ముందుగానే తెలియడం ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయంపై జాగ్రత్త పడతారు. ఇతర రాష్ట్రాల్లో చదివినా, విదేశాల్లో చదివినా ఆ విద్యార్థులు రాష్ట్రానికి చెందిన వారే. వేరే ప్రాంతాల్లో చదివారన్న కారణంగా వారిని ఎంబీబీఎస్ సీట్లలో స్థానికులుగా పరిగణించకపోవడం సరికాదు" అని జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు.



# మహిళా సంక్షేమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 07,(ప్రజా కలం)

మహిళా సంక్షేమ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. పేద ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. మొత్తం 48,05,568/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుస్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి తన్వి రాజ్ ముదిరాజ్ , స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Central Bank of India
CENTRAL TO YOU SINCE 1911
శాఖ: బచ్చన్నపేట
ఇం.నెం. 1-16ఎ, ఎస్సార్ పెట్రోల్ బంక్ ప్రక్కన, జనగాం రోడ్డు, బచ్చన్నపేట గ్రామం మరియు మండలం, జనగాం జిల్లా, & తెలంగాణ-506221

**రుణగ్రహీతకు డిమాండ్ నోటీసు**

వారికి, తేది: 22-07-2025

**దరఖాస్తు రుణగ్రహీత: శ్రీ గొర్ల కుమార్ తండ్రి గొర్ల పిచ్చయ్య,** ఇం.నెం. 11-79, బచ్చన్నపేట గ్రామం, మండలం, జనగాం జిల్లా, తెలంగాణ-506221, **గ్యారంటార్: శ్రీమతి కుంచాల కవిత భర్త గొర్ల కుమార్,** ఇం.నెం. 11-79, బచ్చన్నపేట గ్రామం, మండలం, జనగాం జిల్లా, తెలంగాణ-506221.

**విషయం:** రుణగ్రహీత/ల కు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు (SARFAESI) చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు (SARFAESI) చట్టం, 2002 (ఇకమీదట సంక్షిప్తత కొరకు 'SARFAESI' చట్టంగా పిలువబడుతుంది) క్రింద సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తన హోదాలో చీఫ్ మేనేజర్, ఇక్కడ తెలిపిన హోదా చీఫ్ మేనేజర్ యొక్క హోదా కన్నా తక్కువ కాదు) చీఫ్ మేనేజర్ హోదా నిర్వహిస్తున్న ఈ దిగువ సంతకందారు ఈ దిగువ తెల్పిన విధంగా నోటీసులు జారీ చేసినారు.

ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ ఎ యొక్క కాలములు 2 నుండి 3 వరకు వివరించిన విధంగా ఆర్థిక సహాయమును తన బచ్చన్నపేట శాఖ ద్వారా (ఇకమీదట "బ్యాంక్"గా పిలువబడుతుంది) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే మీ అభ్యర్థన మేరకు మీకు మంజూరు చేయబడినదని మీకు తెలియును.

ఆస్తి యొక్క వివరాలతో పాటు షెడ్యూల్ 'బి'లో వివరించిన / తెలిపిన విధంలో సెక్యూరిటీ డాక్యుమెంట్లు ఇతర విషయాలతో పాటు చేయుట ద్వారా బ్యాంక్ పేర సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించినందున సదరు ఆర్థిక సహాయమును ఇతర విషయాలతో పాటు మంజూరు చేయడమైనది.

మంజూరు యొక్క షరతుల ప్రకారం మీ ఖాతాలు నిర్వహించలేదు మరియు బ్యాంక్ బకాయిలను తిరిగి చెల్లించలేదు. తదనుగుణంగా బ్యాంక్‌చే వరుసగా అభ్యర్థనలు చేసినప్పటికీ బ్యాంక్ యొక్క బకాయిలను తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున సమయానుసారం భారతీయ రిజర్వు బ్యాంక్‌చే జారీ చేయబడిన వర్తించు మార్గదర్శకాలకు అనుగుణంగా 19/07/2025 నుండి వర్తించు విధంగా మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది.

ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ ఎ యొక్క కాలమ్స్ 4 నుండి 10లో మీ నుండి రావలసిన బకాయి మొత్తం వివరాలను సదుపాయం వారీగా తెలుపబడినవి. ఈ దిగువ తెల్పిన షెడ్యూల్ ఎ యొక్క కాలమ్ 4 నుండి 10లో వివరించిన విధంగా వివిధ ఆర్థిక సదుపాయముల క్రింద బకాయి ఉన్న అన్ని మొత్తాల పూర్తి మొత్తం రూ.15,34,297.02 (పదిహేను లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల తొంబై ఏడు రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే)గా ఉన్నది మరియు సదరు పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనారు.

అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల లోపల కాంట్రాక్టు యొక్క షరతులు మరియు / లేదా చట్టం ప్రకారం మీ నుండి రావలసిన అనుషంఘిగ వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు పూర్తి మరియు తుది చెల్లింపు తేదీ వరకు 22-07-2025 నోటీసు తేదీ నుండి షెడ్యూల్ ఎ లో తెలిపిన విధంగా వడ్డీ యొక్క వర్తించు రేటు/ల వద్ద తదుపరి వడ్డీతో రూ.15,34,297.02 (పదిహేను లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల తొంబై ఏడు రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే) అయిన పూర్తి మొత్తాన్ని పూర్తిగా చెల్లించడం ద్వారా మీ బకాయిలను చెల్లించవలసినదిగా SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను కోరడమైనది.

పైన తెల్పిన విధంగా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరినప్పటికీ ఒకవేళ మీరు విఫలమైన యెడల అందులో పొందుపర్చబడిన రూల్స్‌తో చదువుకొనే SARFAESI చట్టం యొక్క నిబంధనల క్రింద అందుబాటులో గల హక్కులు యొక్క ఏదేని లేదా అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటున్నది. బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం లేదా మరేవిధంగానైనా షెడ్యూల్ 'బి'లో వివరించిన హామీ గల ఆస్తుల బదలాయింపునకు చట్టబద్ధంగా మీరు చేయరాదని సెక్షన్ 13(13) యొక్క నిబంధనలు కూడా మీ దృష్టికి తేవడమైనది.

SARFAESI చట్టం యొక్క ఈ నిబంధనలు ఉల్లంఘించిన యెడల అది ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా అపరాధం లేదా రెండింటితో కలిపి శిక్షించదగ్గ నేరమవుతుందని SARFAESI చట్టం సెక్షన్ 29 యొక్క నిబంధనలను కూడా మీ దృష్టికి తేవడమైనది.

ఈ డిమాండ్ నోటీసు సదరు బకాయిలు రాబట్టుట కొరకు ఏదేని చట్టబద్ధమైన చర్యలతో సహా ఇదివరకే బ్యాంక్‌చే చేపట్టబడిన మరియు / లేదా చేపట్టబడనున్న ఏదేని ఇతర హక్కులు లేదా ప్రత్యామ్నాయాల యొక్క రద్దుకు కట్టుబడి ఉండకుండా మరియు మీరు మాకు చెల్లించవలసిన మరియు బకాయి ఉన్న / కనుగొనబడిన మొత్తాల కొరకు తదుపరి డిమాండ్ చేయుటకు కూడా ఎటువంటి ప్రతిబంధకం లేకుండా జారీ చేయబడినది.

హామీ గల ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(8) నిబంధనలు మీ దృష్టికి తేవడమైనది.

**(అధీకృత అధికారి)**

**షెడ్యూల్ -'ఎ'**

మంజూరు చేయబడిన మరియు పొందిన ఆర్థిక సదుపాయముల యొక్క వివరములు మరియు బకాయి మొత్తం యొక్క వివరాలు:

| | | |
|---|---|---|
| 1 | మంజూరు చేయబడిన మరియు పొందిన ఆర్థిక సదుపాయం యొక్క రకం | హౌసింగ్ లోన్- టర్మ్ లోన్- రుణ ఖాతా నెం- 4034165602<br>2.ఎంఎస్ఎంఇ-టర్మ్‌లోన్- రుణ ఖాతా నెం- 3746123036<br>3.అగ్రి గోల్డ్ లోన్- టర్మ్ లోన్- రుణ ఖాతా నెం- 5756583031 |
| 2 | మంజూరు చేయబడిన ఆర్థిక సదుపాయం యొక్క మొత్తం | రూ.15,00,000.00 (హౌసింగ్ లోన్)<br>రూ.10,00,000.00 (ఎంఎస్ఎంఇ లోన్)<br>రూ.1,15,000.00 (అగ్రి గోల్డ్ లోన్) |
| 3 | నోటీసు తేది నాటికి చెల్లించవలసిన లెడ్జర్ బ్యాలెన్స్ యొక్క పూర్తి మొత్తం | రూ.12,02,427.03 (హౌసింగ్ లోన్)<br>రూ.2,93,653.99 (ఎంఎస్ఎంఇ లోన్)<br>రూ.28,645.00 (అగ్రి గోల్డ్ లోన్)<br>మొత్తం రూ. 15,24,726.02 |
| 4 | లెడ్జర్‌లో ఛార్జ్ చేయబడిన వడ్డీ ఈ తేదీ వరకు | 30-06-2025 (హౌసింగ్ లోన్)<br>30-06-2025 (ఎంఎస్ఎంఇ లోన్)<br>31-03-2025 (అగ్రి గోల్డ్ లోన్) |
| 5 | నోటీసు తేదీ వరకు చివరగా ఛార్జ్ చేయబడిన వడ్డీ తేదీ నుండి, ఒకవేళ అపరాధ వడ్డీ ఉంటే అది మినహా వడ్డీ మొత్తం | రూ.6294.00 (హౌసింగ్ లోన్)<br>రూ.1848.00 (ఎంఎస్ఎంఇ లోన్)<br>రూ.1323.00 (అగ్రి గోల్డ్ లోన్)<br>మొత్తం రూ. 9465.00 |
| 6 | కాలం (6)లో మొత్తం వద్ద కాలానుగుణంగా వర్తించబడిన వడ్డీ రేటుతో లెక్కించబడినది | 9.00% (హౌసింగ్ లోన్)<br>10.45% (ఎంఎస్ఎంఇ లోన్)<br>8.85% (అగ్రి గోల్డ్ లోన్) |
| 7 | నోటీసు తేదీ వరకు చివరగా ఛార్జ్ చేయబడిన అపరాధ వడ్డీ తేదీ నుండి వర్తించకుండా ఛార్జ్ చేయబడిన అపరాధ వడ్డీ మొత్తం | రూ.49.00 (హౌసింగ్ లోన్)<br>రూ.57.00 (ఎంఎస్ఎంఇ లోన్)<br>మొత్తం రూ. 106.00 |
| 8 | చట్టం / మంజూరు యొక్క షరతుల ప్రకారం అనుషంగిక వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు ఏమైనా ఉంటే | - |
| 9 | ఈ నోటీసు తేదీ వరకు బకాయి ఉన్న పూర్తి మొత్తం | రూ.12,08,770.03 (హౌసింగ్ లోన్)<br>రూ.2,95,558.99 (ఎంఎస్ఎంఇ లోన్)<br>రూ.29,968.00 (అగ్రి గోల్డ్ లోన్)<br>మొత్తం రూ. 15,34,297.02 |

**షెడ్యూల్-'బి'**

**(రుణగ్రహీతచే చేయబడిన సెక్యూరిటీ డాక్యుమెంట్ యొక్క వివరాలు)**

ఈ పట్టిక యొక్క కాలం 2లో తెల్పిన తెల్పిన ఆస్తులు అయిన డాక్యుమెంట్ యొక్క తేదీ మరియు స్వభావం (మార్టిగేజ్ డీడ్/డీడ్స్/హైపోథికేషన్ డీడ్/ డీడ్స్ మొదలైనవి) ఈక్విటబుల్ తనఖా విషయంలో ఇఎం యొక్క వివరాలు ఇవ్వవలెను.

| క్ర.సం. | డాక్యుమెంట్ పేరు |
|---|---|
| 1. | అసలు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.18748/2019, తేది:27-04-2019, ఎస్.ఆర్.ఒ. సంగారెడ్డి వద్ద రిజిస్టర్ అయినది |

**షెడ్యూల్-'సి'**

**(హామీ గల ఆస్తి / తనఖా ఉంచబడిన ఆస్తి / హైపోథికేటెడ్ చేయబడిన సరుకుల యొక్క వివరణాత్మక వివరం)**

స్థిరాస్తి : సేల్ డీడ్ ప్రకారం: జిపి ముత్తంగి, రెవిన్యూ మండలం పటాన్‌చెరు, ఎంపిపి పటాన్‌చెరు, జడ్‌పిపి సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సంగారెడ్డి క్రింద ముత్తంగి గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి యొక్క తెలంగాణ రాష్ట్రం వద్ద గల ఆర్‌సిసి పైకప్పుతో గ్రౌండ్‌ఫ్లోర్‌లో 878.85 చ.అ.లు, మొదటి అంతస్తులో 878.85 చ.అ.లు ఆవిధంగా మొత్తం ప్లింత్ ఏరియా 1757.70 చ.అ. అవుతుంది యొక్క ప్లింత్ ఏరియాకు 111.11 చ.గ.లు లేదా 92.93 చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నెం. 522లో నెం. 193/పార్ట్ కలిగి ఉన్న ఖాళీ ప్లాట్‌పై నిర్మించబడిన ఇంటి నెం. 9-28/16/1 మరియు సరిహద్దులు ఈ దిగువ విధంగా: ఉత్తరం: ప్లాట్ నెం. 193/పార్ట్; దక్షిణం: ప్లాట్ నెం. 193/పార్ట్; తూర్పు: ప్లాట్ నెం. 206, పడమర: 30' వెడల్పు రోడ్డు. ఎంఒడిటి ప్రకారం: ముత్తంగి గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల 111.11 చ.గ.లు లేదా 92.93 మీటర్ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 193/పార్ట్ పై సర్వే నెం. 522లో కన్‌స్ట్రక్షన్ ఏరియా 1757.70 చ.అ. నిర్మించబడిన భవనం జి+1 ఇంటి నెం. 9-28/16/1 మరియు సరిహద్దులు ఈ దిగువ విధంగా: ఉత్తరం: ప్లాట్ నెం. 193/పార్ట్; దక్షిణం: ప్లాట్ నెం. 193/పార్ట్; తూర్పు: ప్లాట్ నెం. 206, పడమర: 30' వెడల్పు రోడ్డు.

**సం/- అధీకృత అధికారి,**
**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**
లీగల్ & సపోర్టు టీమ్, 2వ అంతస్తు, డోర్ నెం.31, పాత నెం. 14, సౌత్ మాడ వీధి, మైలాపూర్, చెన్నై-600004

**డిమాండ్ ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3(1)తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద)**

బ్యాంక్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు బట్వాడా కాకుండా బ్యాంక్‌కు తిరిగి వచ్చిన రిజిస్టర్డ్ పోస్టు ఎకాలడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీకు పంపబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ దిగువ తెల్పిన తేదీల నాడు పంపిన డిమాండ్ నోటీసులు క్రింద మీపై ప్రొసీడింగ్స్ చేపట్టినదని ఈ దిగువ తెల్పిన రుణగ్రహీతలు అయిన మీ అందరికి ఇందుమూలంగా తెలియజేయడమైనది. మీరందరూ మీ నోటీసు తీసుకొని ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 రోజుల లోగా ఈ దిగువ తెల్పిన బకాయి రుణ మొత్తాలను చెల్లించవలసినదిగా కోరబడుతున్నారు. లేనిచో చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద హక్కులను వినియోగించుకుంటూ వడ్డీ మరియు ఖర్చులతో బకాయిలను రాబట్టుకోవడానికి ఈ దిగువ సెక్యూరిటీ అమలు చేస్తూ మీపై బ్యాంక్ చర్యలు తీసుకుంటుంది. ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన ఆదేశాలు / మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడుతుంది. బ్యాంక్‌కు లభించే ఇతర పరిష్కారాలకు పక్షపాతం లేకుండా మీ అందరికి ఈ నోటీసు పంపబడినదని తెలియజేయనవసరం లేదు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు సదరు రుణ మొత్తం తిరిగి చెల్లించడానికి సెక్యూరిటీగా మీరందరూ రుణ ఒప్పందాన్ని అమలుజేశారు మరియు ఈ దిగువ తెల్పిన ఆస్తి టైటిల్‌డీడ్స్ దాఖలు చేయడం ద్వారా కూడా సమాన తనఖా సృష్టించారు. సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(8)ని మీ దృష్టికి తీసుకొస్తున్నాము. దాని ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులు బదిలీ లేదా అమ్మకం కోసం తదుపరి చర్యలు తీసుకోరాదు. సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలు ఏమైనా ఉంటే అవి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అయిన ఖర్చులు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం లేదా బదిలీకి నిర్ణయించిన తేదీ లోగా ఏ సమయంలోనైనా మీరు చెల్లించవలసిన ఉంటుంది.

క్ర.సం:1. Ref. No.04/SARFAESI/13(2)/AGRI/May/2025 **తేది: 13-05-2025**

**రుణగ్రహీత /గ్యారంటార్ పేరు: 1) శ్రీమతి విప్పలపల్లి భవాని (దరఖాస్తుదారు),** తండ్రి విప్పలపల్లి సాంబయ్య పెంబర్ల, నివాసం: ఇం.నెం. 12-107/3/6, ఆఫీసర్స్ కాలనీ, నకరేకల్, సాయిబాబా ఆలయం ఎదురుగా, నకరేకల్, తెలంగాణ-508211. **2) శ్రీ సరికొండ మహేంద్రనాథ్ (సహ -దరఖాస్తుదారు)** తండ్రి సరికొండ చంద్రయ్య, ఇం.నెం. 12-107/3/6, ఆఫీసర్స్ కాలనీ, నకరేకల్, సాయిబాబా ఆలయం ఎదురుగా, నకరేకల్, తెలంగాణ-508211. **2) శ్రీ విప్పలపల్లి సాంబయ్య (సహ-దరఖాస్తుదారు)** తండ్రి సరికొండ చంద్రయ్య, నివాసం: ఇం.నెం. 1-98, దొంత్యాల (గ్రా), కొండమల్లేపల్లి, విజయమేరీ చర్చి దగ్గర, నల్గొండ, తెలంగాణ- 508243. **ఆస్తి వివరాలు: శ్రీ సరికొండ మహేంద్రనాథ్ (సహ దరఖాస్తుదారు)** తండ్రి సరికొండ చంద్రయ్య, డి.నెం.6-8-50, ప్లాట్ నెం.3, హనుమాన్ నగర్, అర్జాబాయి ఏరియా టౌన్, నల్గొండ, తెలంగాణ-508243. **రుణ నెంబరు: ఓవర్ డ్రాఫ్ట్ 920030013318716, 2) వర్కింగ్ క్యాపిటల్: 920030013318745. ఎన్‌పిఎ తేది: 01/05/2025, డిమాండ్ ప్రకటన తేది:** 13-05-2025. **బకాయి మొత్తం:** రూ. 44,82,996.15/- (నలభై నాలుగు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మరియు పదిహేను పైసలు మాత్రమే). **01-11-2024 నాటికి బకాయి మొత్తం మరియు ఈ మొత్తంలో 02-11-2024 నుండి ఆపై తదుపరి వడ్డీతో కలిపి 01-11-2024 వరకు వడ్డీ చేరి ఉన్నది. ఆస్తి యొక్క వివరాలు**: ఎసి అసైన్డ్ పిఒటి చట్టం నెం.9 ఆఫ్ 1977లో నిర్వచించిన విధంగా భూమి యొక్క సదరు ప్లాట్ అసైన్డ్ భూమి కాదు మరియు ఎటువంటి రుణభారములు, ఛార్జీలు మరియు డిమాండ్స్ లేకుండా సదరు భూమి యొక్క ప్లాట్ విక్రయించుటకు ఉద్దేశించబడినది మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా నల్లగొండ పరిధి లోపల టౌన్ మునిసిపాలిటీ నల్లగొండ యొక్క స్థానిక పరిధి లోపల జతపర్చబడిన ప్లాన్‌లో మరింత వివరంగా వివరించబడిన నల్లగొండ ,అర్జాబాయి ఏరియా టౌన్, హనుమాన్‌నగర్ వద్ద గల వెండర్ నెం.2 యొక్క 100.00 చ.గ.ల యొక్క ప్లాట్ నెం.4 యొక్క భాగం & వెండార్ నెం.1 యొక్క 300.00 చ.గ.ల ఏరియా ప్లాట్ నెం.3 ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 400.00 చ.గ.లు 334.45 చ.మీ.ల కలిగి ఉండి రెసిడెన్షియల్ జోన్ లోపల సర్వే నెం.1451 లోపల ప్లాట్ నెం.3 మరియు ప్లాట్ నెం.4 పార్ట్ లో డి.నెం. 6-8-50 కలిగి ఉన్న మునిసిపల్ ఇంటి యొక్క పార్ట్ & పార్సిల్ పూర్తిగా మరియు సరిహద్దులు ఈ దిగువ విధంగా: తూర్పు: సిహెచ్.యాదమ్మ యొక్క ప్లాట్ నెం.4 పార్ట్, పడమర: సర్వే నెం. 1451లో ఇం.నెం. 6-8-49/1లో ఎ.కృష్ణ ఇల్లు, ఉత్తరం: సర్వే నెం. 1451లో ఇతరుల ప్లాట్, దక్షిణం: 25'0" వెడల్పు ప్రతిపాదిత రోడ్డు.

మరియు 78/ఎ, 2వ అంతస్తుపై ఫ్లాట్ నెం.201 పార్ట్ & పార్సిల్ పూర్తిగా మరియు సరిహద్దులు:ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.202, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.3 76, దక్షిణం: 25 అ. వెడల్పురోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.4/పార్ట్ & 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.78 / పార్ట్ & పొరుగువారి భూమి.

క్ర.సం:19. Ref No. 3/SARFAESI/13(2)/July/2023-24 **తేది: 31-07-2025**

**రుణగ్రహీత /గ్యారంటార్ పేరు: 1) శ్రీ నిదయ కుమార్ రెడ్డి (దరఖాస్తుదారు),** తండ్రి శ్రీ వెంకట కృష్ణారెడ్డి, నివాసం: ఫ్లాట్ నెం. 302, అనిల ప్రైమ్, ప్రగతినగర్, కూకట్‌పల్లి, శ్రీ కృష్ణా గోద్రెజి వెంబడి, హైదరాబాద్, తెలంగాణ-500090. వద్ద కూడా: **శ్రీ నిదయ కుమార్ రెడ్డి (దరఖాస్తుదారు),** తండ్రి శ్రీ వెంకట కృష్ణారెడ్డి, టెక్నికల్ లీడ్, వెరినాన్ టెక్నాలజీస్ సొల్యూషన్స్, ఎఫ్.నెం. 305, 3వ అంతస్తు, మే ఫెయిర్ కాంప్లెక్స్, ఎస్‌పి రోడ్డు, బేగంపేట, హైదరాబాద్-500016. ఆస్తి చిరునామా: **శ్రీ నిదయ కుమార్ రెడ్డి (దరఖాస్తుదారు),** తండ్రి శ్రీ వెంకట కృష్ణారెడ్డి, ఫ్లాట్ నెం. 302, మూడవ అంతస్తులో అనిల ప్రైమ్, ప్రగతినగర్, బాచుపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ఉప జిల్లా కుత్బుల్లాపూర్ జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, **రుణ నెంబరు: పిహెచ్ఆర్000802296904, ఎన్‌పిఎ తేది: 04-07-2025. డిమాండ్ ప్రకటన తేది: 31-07-2025. బకాయి మొత్తం: రూ. 37,15,727.78/-** (ముప్పై ఏడు లక్షల పదిహేను వేల ఏడు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) 30.07.2025 నాటికి బకాయి మొత్తం ఈ మొత్తంలో 31.07.2025 నుండి ఆపై తదుపరి వడ్డీతో కలిపి 30.07.2025 వరకు వడ్డీ చేరి ఉన్నది. ఆస్తి వివరాలు: ప్రగతినగర్, బాచుపల్లి గ్రామం, ప్రగతినగర్ గ్రామ పంచాయతీ, కుత్బుల్లాపూర్ మండలం, ఉప జిల్లా కుత్బుల్లాపూర్, జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి వద్ద గల "అనిల ప్రైమ్"గా పిలువబడే అపార్ట్‌మెంట్ మరియు సర్వే నెం. 150 నుండి 155, 162 నుండి 166, 167 నుండి 179, 181 మరియు 183లో ఓపెన్ ల్యాండ్ పార్ట్-ఎ, ఓపెన్ ల్యాండ్ పార్ట్-బి, ఓపెన్ ల్యాండ్ పార్ట్-డి1, ఓపెన్ ల్యాండ్ పార్ట్-డి2పై ఆర్‌సిసి యొక్క 1280 చ.అ. (కామన్ ఏరియాలు మరియు కార్‌పార్కింగ్‌తోసహా) ప్లింత్ ఏరియాతో 46.0 చ.గ.ల (1201.87 చ.గ.ల నుండి) విస్తీర్ణపు భూమి అవిభాజ్యపు వాటా మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. 302 యొక్క పార్ట్ & పార్సిల్‌పూర్తిగా మరియు సరిహద్దులు ఈ దిగువ విధంగా. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, లిఫ్ట్, ఫ్లాట్ నెం. 301, పడమర: ఓపెన్ టు స్కై & మెట్లు. భూమి సరిహద్దులు: శ్రీ వై. ఆనందరావు & ఇతరుల భూమి పార్ట్ బి & పార్ట్ డి-2. దక్షిణం: 30 అ. వెడల్పు రోడ్డు, తూర్పు: 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: షోరెడ్డి యొక్క పొరుగు భూమి .

**తేది: 07-08-2025** **అధీకృత అధికారి,**
**ప్రదేశం: హైదరాబాద్** **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**
**గమనిక: ఏదేని సందేహ నివృత్తి కొరకు దయచేసి గమనించండి.1.ఎంఎస్. ఫాతిమా షేక్ (అధీకృత అధికారి): +91 93817 93217. 2. శ్రీ వీరభద్రరావు (కలెక్షన్స్ మేనేజర్): +91 9346793469.**



# ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదకరంగా పై కప్పు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 07.

ప్రభుత్వం పాఠశాలకు అన్ని సౌకర్యాలతో ఉండే విధంగా కృషి చేస్తుంది. కొన్ని కొన్ని పాఠశాలలో మరుగుదొడ్లు, పై కప్పులు ఊడిపోవడం వంటి సమస్యలు బాగానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ హార్జునవాడ పాఠశాలలో విద్యార్థులకు బాత్రూములు లేక ఇండ్లలోకి పోవాల్సిన పరిస్థితి. అలాగే వీరనగర్ పాఠశాలలో గత కొన్ని నేల క్రితం పైకప్పు ఊడి పడింది. ప్రమాదవశత్తు విద్యార్థులకు ఏం కాకపోయినా ఎక్కడినుండి ఏ ప్రమాదం జరుగుతుందో అని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గట్ల మహిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగక ముందే ఈ సమస్యకు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారని ఆయన తెలియజేశారు. అలాగే మండల పరిధిలోని బేగంపేట ప్రాథమిక పాఠశాల పై కప్పు ఊడి పడింది. ఇట్టి విషయాన్ని మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి వివరణ కోరగా పై అధికారులకు తెలియజేశామని, అలాగే జిల్లా కలెక్టర్ దృష్టిలోకి కూడా తీసుకెళ్లామని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.





# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## -ఆహార పదార్థాల నాణ్యతపై రాజీపదోడ్డు
## -పరిసరాల పరిశుభ్రత పాటించాలి
## -విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి పెట్టాలి
## -ప్రత్యేక అధికారి నాగళేశ్వర్

కరీంనగర్ జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 07: గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య అందించడంలో రాజీ పడవద్దని ప్రత్యేక అధికారి నాగళేశ్వర్ సూచించారు. బాలుర మైనారిటీ గురుకుల కళాశాల/పాఠశాల టి.జి.ఎం.ఆర్.ఎస్.జే.సీ) కరీంనగర్ (ఇరుకుల్ల)-2 ను ప్రత్యేక అధికారి నాగలేశ్వర్ (ఎస్.సి.సి.డీ.డి.) గురువారం అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు గురుకులాలు నిలయాలుగా మారుతున్నాయని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మారిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు నమోదు తనిఖీ చేశారు. ఆహార నిల్వ పత్రాలను పరిశీలించారు. భోజనశాల, వంటగదిని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహార నాణ్యతపై విద్యార్థులతో సంభాషించారు. హాస్టళ్లు, తరగతిగదులు మొత్తం క్యాంపస్ యొక్క పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. భవనానికి సంబంధించిన సమస్యలపై ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.

పాఠశాల/కళాశాల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల కో ఆర్డినేటర్ శ్రీలత, స్కూల్ కో ఆర్డినేటర్ మహేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

## -ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాల అరికట్టాలి -బి ఎస్ఎఫ్ఐ

వలిగొండ ఆగస్టు 7 ప్రజాకలం:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో రక్షాబంధన్ వేడుకలలో విద్యార్థులు ఎస్ఐ యుగేందర్ గౌడ్ కి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కన్వీనర్ ప్రియాంక మాట్లాడుతూ దేశంలో సమాజంలో అమ్మాయిలపై జరుగుతున్న దాడుల అరికట్టాలన్నారు.అదేవిధంగా ఈ దాడులు జరగకుండా ఆడపిల్లలకు రక్షణగా నిర్భయ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్, పట్టణ నాయకులు వెన్నెల, సాయి,వరుణ్,మణికంఠ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# చేతిరాతే విద్యార్థి భవితకు చేయూత

## ప్రముఖ చేతిరాత నిపుణులు ఎజాస్ హమ్మద్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఆగష్టు 07.

సిద్దిపేట జిల్లా రాయపోలు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే చేతిరాత అందంగా రాయడం నేర్చుకోవాలని తెలిపారు. చేతిరాత మనిషి మనసును అదుపులో ఉంచుతుంది నిర్మాణాత్మకంగా ఆలోచింపచేస్తుందని, స్వయం క్రమశిక్షణను పెంపొందిస్తుంది. తెలుగు హిందీ ఆంగ్లం మూడు భాషల అను మూడు భాషలపైన అందమైన చేతిరాతను విద్యార్థులకు ఎజస్ అహ్మద్ స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండియాల విమల, ఉపాధ్యాయులు రాజమహేంద్ర రెడ్డి, శ్రీరాములు, వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి, జ్యోతిలక్ష్మి, సంపత్, చందు, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతాక్రమంలో పేదలకు సంక్షేమ పథకాల వర్తింపు



## - రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి నిరంతర ప్రక్రియ
## - పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
## - రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ 10 లక్షలకు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి
## - సుమారు రూ. 16 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
## - డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్:07 ఆగష్టు( ప్రజా కలం ప్రతినిధి)

ప్రాధాన్యత క్రమంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయనుండగా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి,రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా భావించాలని డిసిసి అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో రూ 15,73,500 లక్షల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం కాగా,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుండగా, ఇప్పటికే జిల్లాలో రూ 950 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు స్పష్టం చేశారు.అలాగే 3967 రేషన్ కార్డులు అందజేయగా, పాత రేషన్ కార్డులలో 11 వేల మంది అర్హులైన వారిని గుర్తించి నమోదు చేసినట్లు చెప్పారు.పదేండ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూసిన పేదలకు న్యాయం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఉన్నత వర్గాలు భుజించే సన్నబియ్యం పేదలకు అందజేస్తుండగా, ఒక లక్షా 85 వేల కిలోల సన్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరిందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లాకు 12 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా, ఇప్పటికే 8 వేల ఇండ్ల పనులు చేపట్టి రూ లక్ష చొప్పున బిల్లులు పొందుతున్నట్లు చెప్పారు.అంతేగాకుండా రెండు లక్షల గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తుండగా, గృహలక్ష్మి పథకం కింద 41 వేల మందికి రూ 22 కోట్ల సబ్సిడీతో రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏకకాలంలో రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయగా, 32 లక్షల మంది రైతులకు రూ 3055 కోట్లు రైతు భరోసా కింద ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తుండగా,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు.గజ్వేల్ అభివృద్ధికి అడిగిన అన్ని నిధులు కేటాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు,రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి,యాదగిరి, కొండపోచమ్మ టెంపుల్ డైరెక్టర్ గుండు లక్ష్మణ్,మాజీ సర్పంచ్ సుఖేంధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, కొండల్ రెడ్డి,శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శివులు,అజ్గర్,దాత్తర్ పల్లి లక్ష్మణ్,కన్న యాదవ్,డప్పు గణేష్, దాయాల యాదగిరి,సురేష్,చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారం కాలనీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గజ్వేల్:07ఆగష్టు 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణం మల్లన్న సాగర్ సింగారం కాలనీ లో అంగన్వాడి తొమ్మిదో సెంటర్ అంగన్వాడీ ఉపాధ్యాయులు నవనీత ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు, సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ సరిత, సూపర్వైజర్



శ్రీలక్ష్మి,భవాని పాల్గొని వారు మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని,పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. శిశువుకు దివ్య ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు ప్రతిరోజూ పాలు, పౌష్టికాహారం ఇస్తున్నామని, ప్రతి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్,ఏఎన్ఎం సంతోష,ఆశా శ్యామల, అంగన్వాడీ సిబ్బంది స్వరూప, సుకన్య, పుష్ప, జగదాంబ, నాగమణి, గర్భిణీలు స్త్రీలు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు

గజ్వేల్ నియోజకవర్గం:07 ఆగష్టు 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వ పరంగా పోలీస్ చెకోపోస్టులను ఏర్పాటు చేసినా గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్టపడటం లేదు. రాత్రి వేళల్లో ట్రక్కులు, డీసీఎంలు, ఐచర్ వాహనాల్లో గోవులను గోవధశాలలకు తరలిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం వంటిమామిడి పెట్రోల్ బంక్ వద్ద గురువారం మధ్యాహ్నం టాటాఏసీ వాహనంలో గోవులను అక్రమంగా తరలిస్తుండగా జిల్లా బీజేపీ నాయకుడు పల్లె రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు.సదరు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు.హ వాహనంలో 13 ఆవులను ఉండటంతో పోలీసులకు బీజేపీ కార్యకర్తలు సమాచారం అందించారు. వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 13 ఆవులను రాజేపేట గోశాలకు తరలించారు.ఈ కార్యక్రమంలో మహేష్,నవీన్,రాజు,శ్రీకాంత్,శ్రీను తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

## ఘనంగా చేనేత మగ్గం విగ్రహావిష్కరణ



గజ్వేల్:07 ఆగష్టు ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం,పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అగ్గి పెట్టేలో పట్టు వస్త్రాలు పట్టే విధంగా చేసే నైపుణ్యం గల చేనేత కార్మికులు బతుకులు నేడు దుర్భర స్థితిలో కొంత మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు తోడుగా ఉండి జీవనోపాధి కల్పించాలని మానవ జీవనశైలిలో చేనేత కార్మికులు ముఖ్యపాత్రలో ఉన్నారని, అలాంటి చేనేత కార్మికుల పరిస్థితులు నేడు దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు,ప్రత్యేక రుణ సౌకర్యాలు అందిస్తూ పద్మశాలి యువతకు చేనేత రంగంలో నైపుణ్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు,

గజ్వేల్ లో చేనేత మగ్గం విగ్రహ ఏర్పాటుకు చేసిన నిర్వాహకులను, విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తలకొక్కుల రాజు, రాష్ట్ర ఆర్చరీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్. సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, గజ్వేల్ మాజీ మార్కెట్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఆడే బాలచంద్ర, రాజేశం, పద్మశాలి పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా గాడిపల్లి అనూప్

గజ్వేల్:07 ఆగష్టు2025 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడిగా గాడిపల్లి అనూప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గాడిపల్లి అనూప్ మాట్లాడుతూ చేనేత కార్మికులుగా యువతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాలు అందే విధంగా కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పాల్గొనే విధంగా యువతలో పట్టుదలను పెంపొందిస్తానని ఆయన అన్నారు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్ కు, గజ్వేల్ మండల పద్మశాలి సంఘం నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





## ఆగస్టు 7న ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం: ఎమ్మార్పీఎస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల కేంద్రంలో రాసమల్ల యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ సాధన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్న చిన్నపిల్లలకు ఉచితంగా ఆపరేషన్ చేయాలని పోరాటం ఫలితం వల్లే ఆరోగ్యశ్రీ పథకం అందరికీ ఉచితంగా అందుతుందన్నారు. ఆపరేషన్ చేయాలని ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమం పోరాటం ఫలితం సాధించడం జరిగిందని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకం వల్లనే ప్రతి ఒక్క పేద కుటుంబంలో ఎంత పెద్ద జబ్బు చేసిన కార్పొరేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకునే స్థాయికి ఏదిగారని తెలిపారు. మంద కృష్ణ మాదిగ పోరాట ఫలమేని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ, బీసీ రజక సంఘం నాయకులు మురళి, దోర్నాల వెంకటేష్ పద్మశాలి మహేష్, నర్సింగరావు, స్వరూప, నాగమణి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్, బిపిఎస్ ఒలింపియాడ్ లో రాఖీ పౌర్ణమి సంబరాలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి చింతల్, వెంకటేశ్వర్ నగర్ బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాల్లో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం చైర్మన్ టి.వి. ఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో రాఖీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు.



కోటిరెడ్డి రాఖీ పండుగ గురించి మాట్లాడుతూ... ఈ పండుగ సోదరి-సోదరుల మధ్య బంధాన్ని, ప్రేమను మరియు రక్షణను సూచిస్తుందని ఆయన తెలిపారు. ఈవేడుకల్లో విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టడం, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకోవడం, బహుమతులు ఇవ్వడం ద్వారా సోదర భావాన్ని ప్రదర్శించారు. పాఠశాల ఆవరణమంతా ఆహ్లాదకరంగా మారిపోయింది. రాఖీ పండుగ విద్యార్థులలో ఐక్యత భావాన్ని తెలియ చేస్తుందని వివరించారు. రాఖీ పండుగను ఈ విధంగా ఘనంగా జరపడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ హెూటల్, క్యాటరర్స్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ పరిధి సింహపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నపూర్ణ హెూటల్, క్యాటరర్స్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని కోరారు. రెస్టారంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలిపాశారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకునేందుకు కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 129 - సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలకమని తెలిపారు. అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల చైతన్యంతోనే హక్కులు సాధ్యం: బిక్షపతి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ, హిందూ సంఘాల సుదీర్ఘ పోరాట ఫలితంగా గతంలో హిందువులకు కేటాయించిన 3.20గుంటల్లో ప్రస్తుతం 1.20 గుంటల ప్రభుత్వ భూమిని గ్రేవి యార్డ్ మరియు సనాతన ధర్మ పరిరక్షణకు ప్రొసీడింగ్స్ కు కలెక్టర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు ఉత్తర్వులు ఇవ్వటం హిందువులుగా స్వాగతిస్తూనే 2017లో బాచుపల్లి మండలం ఏర్పడినప్పటి నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మూడు ప్రధాన గ్రామాలకు కేటాయించడం ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఊతం ఇచ్చేలా వాటిని విభజించు పాలించు అనే చందంగా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి 2023లో మూడు మతాలకు అంటే 3.20 గుంటల భూమిని ముస్లిం సామాజిక వర్గానికి, హిందువులకు 3.20 గుంటలు, క్రిస్టియన్స్ కొరకు 3ఎకరాల భూమిని కేటాయించాలని



జీవోను మార్చడం జరిగింది. ఒక వర్గానికి కొంత భూమిని ప్రొసీడింగ్స్ కు ఆదేశించినప్పటికిని హిందువులకు మరియు క్రిస్టియన్లకు దక్కాల్సిన వాటా భూమిని కేటాయించడంలో నిర్లక్ష్యం జరుగుతూనే ఉందని భారతీయ జనతా పార్టీ హిందూ సనాతన ధర్మ కల్చరల్ అసోసియేషన్ హిందూ సంఘాల కృషి ఫలితంగా స్థానిక అధ్యక్షులు నిజాంపేట బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రసాద్ రాజు వీరు హిందూ సంఘాలతో కలిసి 3.20 ఎకరాల ప్రభుత్వ భూమి హిందువులకు కేటాయించాలని అదే తరుణంలో ఇతర మతస్థులకు కూడా న్యాయం చేయాలని చేసిన పోరాట ఫలితంగా 1.20 గుంటల స్థలాన్ని హిందువులకు కేటాయించడానికి ప్రొసీడింగ్స్ కు జిల్లా కలెక్టర్ ఆదేశించటం స్వాగతిస్తూనే త్వరలోనే హిందువులకు దక్కాల్సిన మరో రెండు ఎకరాల స్థలాన్ని కూడా సాధిస్తామని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని హిందూ జనాభా కనుగుణంగా మిగతా రెండు ఎకరాలతో పాటు హిందూ జనాభా ప్రతిపాదికన ఎక్కువ స్థలాన్ని సాధించుకోవడానికి పార్టీలకతీతంగా హిందువులందరూ ఐక్యంగా పోరాడుతామని ఏదైనా చైతన్యంతో హిందువులందరూ ఏకతాటిపై వచ్చి హక్కుల కోసం పోరాడితే హిందూ హక్కుల సాధన సాధ్యమని తెలిపారు. భారతీయ జనతా పార్టీగా మేము ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వారికి కూడా స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నమని వివరించారు. ఇందుకు సహకరించిన కలెక్టర్ కి, బాచుపల్లి ఎమ్మార్వో, నిజాంపేట మున్సిపల్ కమిషనరులకు ఈ సందర్భంగా హిందువుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందాం

### - క్యూబాకు సంఘీభావంగా విరాళాలు ఇవ్వండి: సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉండాలని కార్మిక వర్గ అంతర్జాతీయతను చాటి క్యూబాకు సంఘీభావంగా సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో సూరారం డివిజన్ షాపూర్ నగర్ మార్కెట్లో నిధి వసూలు చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ... అమెరికాకు 90 మైళ్ళ దూరంలో ఉన్న చిన్న ద్వీపం క్యూబా కోటి 15 లక్షల జనాభాతో 1959లో సోషలిస్టు దేశంగా క్యూబాను ప్రకటించుకుంది. గత 60 ఏళ్లుగా అమెరికా దాష్టికాన్ని ఎదిరించి నిలబడుతున్నది, విప్లవం విజయవంతమైన తెల్లారి నుండే క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం క్యూబా ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని అమెరికన్ పాలకులు ప్రయత్నం చేస్తున్నారు. 60 ఏళ్లుగా అమెరికన్ సామ్రాజ్యవాద ఆంక్షలుకు వ్యతిరేకంగా క్యూబా ప్రజలు పోరాడుతూ తమ దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు సిఐటియు ఆవిర్భావం నుండి ధన వస్తు రూపాల్లో అనేక మార్లు క్యూబా ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. మనదేశంలోని నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా కమిటీలో సిఐటియు కూడా భాగస్వామిగా ఉండి కార్మిక సంస్థగా అంతర్జాతీయతతో పని చేస్తూ ప్రపంచ కార్మిక వర్గానికి అండగా నిలబడుతుందన్నారు. దాంట్లో భాగంగానే సిఐటియు అనుబంధంగా ఉన్న అన్ని సంఘాలు కమిటీలు నాయకులు ఆగస్టు 2 నుండి 10 వరకు కార్మిక వర్గం నుండి క్యూబా సంఘీభావ నిధిని వసూలు చేసి సోషలిస్ట్ క్యూబాకు అందించి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతుంది.

క్యూబాకు అండగా ఉండాలని కార్మిక వర్గం ఎప్పుడు అంతర్జాతీయ తత్వంతో ఉంటుందని రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులు క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాదం విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా గొంతు ఎత్తడమే ప్రతిరంగంలోని ప్రతి కార్మికుడు క్యూబాకు ఆర్థికంగా సంఘీభావ నిధిని అందించడం మన కర్తవ్యం గా భావించాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో వసూలు చేసిన నిధిని క్యూబా ప్రజలకు



అవసరమైన విద్యుత్ జనరేటర్స్ నిత్యవసర సరుకులు మందులు వంటివి క్యూబాకు అందించాలని భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమల నాశనం వెనుక అమెరికా హస్తం ఉందన్నారు.

మన కార్మిక చట్టాలన్నీ రద్దుకు అమెరికా ఒత్తిడిలే కీలకం అమెరికా వల్లే భారతీయ పరిశ్రమలెన్నో విలవిల్లాడి మూతపడుతున్నాయి. రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగం కావాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జీడిమెట్ల క్లస్టర్ అధ్యక్ష కార్యదర్శులు పసుల అంజయ్య, రమేష్ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, కృష్ణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సిపి ఆదేశాలమేర ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్..!

### ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్ లో అమలు



హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి) :

సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఎస్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయవృద్ధుల, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.







## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ మహిళ నాయకులు చేరిక

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని సీసాల బస్తీ బిఆర్ఎస్ మహిళ నాయకురాలు సంతోష, సునీత, పద్మ, సువర్ణ, వైష్ణవి, కుమారి, తెలంగాణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నారు. పార్టీలో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, బి.లలితలు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బౌరంపేట్ వాసులు - దుద్దు నర్సింగ్ రావు రూ. 30,000/- 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వేపల్లి పద్మ రూ. 60,000/- , బాచుపల్లి వాసులు పద్మజ డిక్కల రూ. 60,000/- , 132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డి రూ. 60,000/- బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ రూ. 20,000/- -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీర్ బషరత్ అలీ కష్టానికి విద్యార్థుల సలాం!!

## మీర్ బాశరత్ అలీ బలమైన ప్రాతినిధ్యంతో
## ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో బహిష్కృత ఆస్తిపై ఉపాధ్యాయ నియామకం






నిజామాబాద్ ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి) : మజ్లిస్ బచావో తెహ్రీక్ అధ్యక్షుడు బషరత్ అలీ గొప్ప విజయాన్ని సాధించారు. కొండపై ఉన్న దర్గా బాబన్ సాహిబ్ వెనుక ఉన్న వెంగళ్ రావు కాలనీలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హై స్కూల్‌లో జిల్లా కలెక్టర్ మరియు డిఇఓకు ఆయన బలమైన ప్రాతినిధ్యం వహించారు.

ఉపాధ్యాయుని ఖాళీ ఆస్తిని పరిష్కరించి, నిర్ధారించారు. మీర్ బషరత్ అలీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉర్దూ మీడియం హై స్కూల్ వెంగల్ రావు కాలనీలోని ఖాళీ స్థలాలలో ఉపాధ్యాయులను నియమించకపోవడంపై వారి దృష్టికి తీసుకు రాబడినప్పుడు, తాను పాఠశాలను సందర్శించానని, వివరాల గురించి సమాచారం పొందిన తర్వాత, ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, హైదరాబాద్‌ను సందర్శించినప్పుడు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మరియు మైనారిటీ కమిషన్ చైర్మన్‌కు కూడా ప్రాతినిధ్యం వహించానని చెప్పారు. ప్రభుత్వ ఉర్దూ మీడియం హై స్కూల్ వెంగల్ రావు కాలనీలో బయోసైన్స్ ఆస్తిని అమలు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు మీర్ బషరత్ అలీ తెలిపారు. జిల్లా ఎంబిటి అధ్యక్షుడు మీర్ బషరత్ అలీ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రభుత్వ వెంగళ్ రావు ఉర్దూ మీడియం హైస్కూల్లో హకీమ్ నుండి 5వ తరగతి వరకు 216 మంది విద్యార్థులు, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు 230 మంది విద్యార్థులు ఉన్నారని, అందువల్ల ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లో చదువుతున్న మొత్తం విద్యార్థుల సంఖ్య 446 అని అన్నారు. ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లో ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులపై విద్యా శాఖ పక్షపాతం చూపడం, నియామకాలు చేయకపోవడం పట్ల మీర్ బషరత్ అలీ పిఎం ఆగ్రహం మరియు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా శాఖ నిబంధనల ప్రకారం, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుతో సహా మొత్తం 10 స్కూల్ అసిస్టెంట్ పోస్టులపై నియామకాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఉర్దూ, ఇంగ్లీష్, గణితం, సోషల్, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, తెలుగు సహా ఉపాధ్యాయులు విఇటిలుగా పనిచేస్తున్నారు, కానీ వెంగళ్ రావు ప్రభుత్వ


ప్రజా కలం PRAJA KALAM Telugu Daily

05 Aug 2025 - Page 6

డిఈఓ సారు పోస్టులు ఇలా విద్యార్థులు చదువుకొనేది ఎలా??

-ఖలీల్ వాడి జిహెచ్ఎస్ ఉర్దూ మీడియం టీచర్స్ పోస్టుల మోక్షం ఎప్పుడో??
-80 నుండి 120 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు బోధన పోస్టులు కేటాయించడం
-400 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు బోధన పోస్టులను కేటాయించకపోవడం గమనార్హం
-ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

నిజామాబాద్ జిల్లా ప్రజాకాలం ప్రతినిధి ముదస్సర్ అలీ జులై 04 GHSఖలీల్వాడి (ఉర్దూ మీడియం)లోS.A ఉర్దూ మరియు S.Aబయో-సైన్స్ కోర్సులను వెంటనే కేటాయించాలని డిమాండ్ జిల్లా విద్యా అధికారి, వివిధ పాఠశాలలు. అయితే, మొత్తం 400 మంది విద్యార్థులను కలిగి ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (GHS) ఖలీల్వాడి (ఉర్దూ మీడియం) పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, ఎటువంటి పోస్టులు కేటాయించబడలేదు ఒక్క S.A ఉర్దూ లేదా S.A బయో-సైన్స్ పోస్టు కూడా కేటాయించలేదు దీనికి విరుద్ధంగా, 65, 72, 80, మరియు 120 మంది విద్యార్థులు వంటి గణనీయంగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలకు బోధనా పోస్టులు కేటాయించబడ్డాయి. ఉదాహరణకు, మొత్తం 80 మంది విద్యార్థులతో ఉన్న GHS ధీమ్‌గల్‌కు రెండు పోస్టులు కేటాయించబడ్డాయి-S.Aగణితం ఇది ఉర్దూ మీడియం పాఠశాలల పట్ల, ముఖ్యంగా జిల్లాలో అతిపెద్ద వాటిలో ఒకటి అయిన GHS ఖలీల్వాడి పట్ల పాక్షిక మరియు వివక్షతతో కూడిన చికిత్స గురించి తీవ్రమైన ఆందోళనను లేవనెత్తుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో, ముఖ్యంగా మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో, నమోదును పెంచడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని గమనించాలి. అయితే, DEO చేసిన ఇటువంటి చర్యలు ప్రభుత్వ ఉద్దేశాలకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి మరియు ఉర్దూ మీడియం విద్యార్థుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నాయి. కాబట్టి, మీరు వెంటనే జోక్యం చేసుకుని, GHSఖలీల్వాడి (U/M)కి కనీసం ఈ క్రింది పోస్టులను కేటాయించాలని నిజామాబాద్ జిల్లా విద్యా అధికారికి సూచించాలని ప్రజావాణిలో భాగంగా కలెక్టర్‌కి మెమోరాన్ డం ఇవ్వడం జరిగింది 1. ఒక S.A. ఉర్దూ 2. ఒక S.A. బయో-సైన్స్ ఇది ఉర్దూ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు విద్యా న్యాయం మరియు సమాన అవకాశాన్ని నిర్ధారించడానికి మరియు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ప్రోత్సహించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నిలబెట్టడానికి సహాయపడుతుందని, ఎంబిటి జిల్లా ప్రెసిడెంట్ మీర్ బాశరత్ అలీ తెలిపారు.

ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో ఉర్దూ, తెలుగు మరియు సోషల్ సైన్స్ ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. 7 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి మరియు ఎస్‌జిటిలో 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీలైనంత త్వరగా అన్ని పోస్టులను భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వం మరియు డిఇఓను గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఖురేషి మరియు ఎంఏ బాకి ఆయనతో ఉన్నారు.

# విధులు మరిచి.. విద్యుత్ అధికారుల జల్సాలు

### -ఓ ప్రైవేట్ గెస్ట్ హౌస్ లో విందు ఏర్పాటు చేసిన విద్యుత్ కాంట్రాక్టర్లు
### -విధులకు దుమ్మా కొట్టి తాగి తందనాలు ఆడుతున్న విద్యుత్ అధికారులు....
### -అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు..







యాదాద్రి/ వలిగొండ ఆగస్ట 7 ప్రజాకలం:ఆత్మకూరు (యం), మోత్కూర్, గుండాల మండలాల విద్యుత్ ఏఈలు, మోత్కూరు ఎడిఈ తో పాటు ఇతర అధికారులు...మూడు మండలాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గురువారం విధులకు దుమ్మా కొట్టి, చౌటుప్పల్ దగ్గరలోని సరళ మైసమ్మ దేవాలయం వద్ద PRR ఫంక్షన్ హాల్లో విద్యుత్ కాంట్రాక్టర్లు ఈ విందును ఏర్పాటు చేయగా అధికారులు ఈ విందులో పాల్గొనగా...విద్యుత్ కార్యాలయంలో మాత్రం భువనగిరిలో మీటింగ్ ఉంది అని చెప్పినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

భువనగిరి ఎస్ఈ కార్యాలయంలో సంప్రదిస్తే ఎలాంటి మీటింగ్ లేదని తెలిపారు..ఏకంగా ఈ విందు పార్టీలో విద్యుత్ కార్యాలయానికి సంబంధించిన వాహనాలను వాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

మూడు మండలాల ఏఈలు పలువురు విద్యుత్ ఉద్యోగులు మందు దావత్ లో పాల్గొనడంతో కార్యాలయాల వద్ద కాలి కుర్చీలు తాళం వేసిన గదులు కనిపించడంతో, విషయం బయటకు పొక్కడంతో దావత్ మధ్యలోనే ముఖం చాటేసి హడావుడిగా విద్యుత్ అధికారులు పరారైనట్లు తెలుస్తుంది. విద్యుత్ అధికారులు తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

# రోడ్డు ప్రమాదంలో బయటపడ్డ కిడ్నాప్ కేసు

### -తప్పించుకోవడానికి ప్రయ త్నిస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదం
### -మెరుగైన చికిత్స కోసం శంషాబాద్ లో అర్కాన్ ఆస్పత్రికి తరలింపు
### -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసు - శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి

**శంషాబాద్, ఆగస్టు 07,(ప్రజా కలం)**

రోడ్డు ప్రమాదంలో బయటపడ్డ కిడ్నాప్ కేసు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎవరికి తెలియకుండా గుట్టుగా కిడ్నాప్ చేద్దాం అనుకుంటే బయటపడ్డ అసలు నిజం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ రూరల్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన క విజయ్ గౌడ్కు రూ. 4లక్షలు అప్పు ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్ గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురై వారం నుంచి శంషాబాద్ మండ లం మల్కారం గ్రామ పరిధిలోని ఆశా జ్యోతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా డు. ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి ఆస్పత్రికి వెళ్లింది. మధ్యాహ్నం 2గంటలకు ఆమె భర్తకు పండ్లు కోసం బయటకు వెళ్ళింది. ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంకటేష్, సాయితో కలిసి కారులో వచ్చి బలవంతంగా ఆమెను లాక్కెళ్లారు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేసి చంపేస్తా మని బెదిరించారు. మరోసారి ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయ త్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలో కొత్వాల్గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని వీరి కారు ఢీకొంది. ప్రమాంలో పద్మజ తలపై, శరీరంలోని ఇతర భాగాలపై గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని మెరుగైన చికిత్స కోసం శంషాబాద్లోని అర్కాన్ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శంషాబాద్ సి ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.







# అత్యంత వైభవంగా శ్రీవారి కల్యాణం

మల్కాజిగిరి,ఆగస్టు07, (ప్రజా కలం ప్రతినిధి)

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు గురువారం ఉదయం సుప్రభాత సేవ,విన్నపాలు, నిత్యాహోమం,ఎదుర్కోలు, అనంతరం శ్రీవారి కల్యాణం మహోత్సవం కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబాయి వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిగాయి.సాయంకాలం హనుమాన్ సేవ రథోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో సాయంకాలం వర్షం కురుస్తున్న సమయంలో కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శుక్రవారం సుదర్శన హోమం,పుష్పయాగం తదిత కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆలయ ఈవో ఏపీ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయక్లర్కు సంద్ర సుధాకర్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీవారి సేవ భక్తబృందం తోపాటు స్థానికంగా ఉన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవానికి “ఇందిరమ్మ ఇండ్లు”

### -మార్గదర్శకాలు సవరించాలని సూచన
### -ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

హైదరాబాద్, ఆగస్టు 7 (ప్రజాకలం ప్రతినిధి) :

పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే “ఇందిరమ్మ ఇండ్లు” పథకంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయింపులు 50 శాతం ఉండాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఎస్సీ-ఎస్టీ రిజర్వేషన్ల అమలు, విధివిధానాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పథకం కోసం రూపొందించిన మార్గదర్శకాలు పకడ్బందీగా ఉన్నాయని అభినందించారు.

**50 శాతం కేటాయింపులు అవసరం:**

ప్రస్తుతం 43 శాతం ఇండ్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్నారని, గత ప్రభుత్వ కాలంలోలా 50 శాతం కేటాయిస్తే ఈ వర్గాల ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు.

**కాలపరిమితి విధించాలని సూచన**

2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులకు కేటాయింపు వంటి అంశాలకు నిర్ణీత కాలపరిమితి పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ ఉన్నవారికి కూడా ఇండ్లు మంజూరు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

**కార్పొరేషన్ వివరాలు**

సమీక్షలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వి.పి. గౌతం మాట్లాడుతూ, ఇప్పటివరకు 3.04 లక్షల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 80,374 ఎస్సీలు, 53,734 ఎస్టీలు ఉన్నారని తెలిపారు. ఇది మొత్తం లబ్ధిదారుల్లో 44 శాతం అవుతుందని చెప్పారు. అలాగే అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించిన 390 అసిస్టెంట్ ఇంజినీర్లలో 136 మంది (42 శాతం) ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారని వివరించారు.

**కార్పొరేషన్ పాత్ర**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో 43 శాతం ఈ వర్గాలవారేనని, ఎస్సీ-ఎస్టీ హౌసింగ్ ఫెడరేషన్ ద్వారానే కార్పొరేషన్‌కు పునాది పడిందని గౌతం గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.

**సన్మానం**

సమీక్ష అనంతరం చైర్మన్ వెంకటయ్యను శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, చీఫ్ ఇంజనీర్ ఎం. చైతన్యకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం. వెంకదాస్ రెడ్డి, జీఎం మమత తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు..

### జీవిఆర్ కరాటే అకాడమీకి అథితుల అభినందనలు..

హైద్రాబాద్ ఆగస్టు 7(ప్రజాకలం న్యూస్)

ఈ నెల 4న బెంగళూరులో జరిగిన 13వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ రాష్ట్రం జివిఆర్ కరాటే అకాడమీ నుండి 18 మంది విద్యార్థులు కటా, కుమితి విభాగాల్లో పోటీలో పాల్గొన్నారు.వారిలో బాలికలు బాలురు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. కటా విభాగంలో 14 బంగారు పతకాలు,3 రజత పతకాలు, కుమితి విభాగంలో 15 బంగారు పతకాలు,3 రజత పతకాలు సాధించారు.మొత్తం 29 బంగారు పతకాలు, 6 రజత పతకాలతో చాంపియన్షిప్ కప్‌ను కైవసం చేసుకొని రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్, జైల్ల శాఖ డిఎస్పీ జి. రత్నం,జివిఆర్ కరాటే అకాడమీలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు పతకాలు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు ఆత్మరక్షణ నైపుణ్యం తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, మహిళలు బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఈ విధమైన శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు.జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు దేశానికే గర్వకారణంగా మారుతున్నారని, ఈ అవకాశాన్ని అందిస్తున్న అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్. గోపాల్ రెడ్డి కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి, అకాడమీ బ్లాక్ బెల్ట్స్ నర్సింగ్ రావు, కరీం,అమృతరెడ్డి,గణ సంతోషినిరెడ్డి, సుధాకర్, అనఘ, వెంకట్ రెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com